1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | జులై 31, 2024 | www.navatelangana.com

సంతలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



సంతకు వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అవంతిపురం సంతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్లో అతిపెద్ద సంతా అన్నారు. ప్రతి శని ,మంగళవారాలు పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో రైతులు, వ్యాపారులు వస్తుంటారని వాళ్లకి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి నూతన ఎస్ఐగా క్రాంతి కుమార్



నవతెలంగాణ - నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణ ఎస్ఐగా డి. క్రాంతికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్.అంతిరెడ్డి వీఆర్‌కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలకోసం కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అరికట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం


- స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి
- హామీల అమలుకు గ్రామ స్థాయిలో ఉద్యమాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో నిర్వహించిన జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టం హామీలను ఏ విధంగా అమలు చేస్తారో బడ్జెట్లో స్పష్టంగా ప్రకటించలేదని విమర్శించారు. దేశంలో తెలంగాణ ఒక అంతర్భాగమని అలాంటి తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదన్నారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో జరిగిన అన్యాయం పట్ల పార్లమెంటులో లేవనెత్తే విషయంలో కాంగ్రెస్ నాయకులు విఫలం చెందారన్నారు. విభజన హామీలు అమలు చేసేందుకు కేంద్రంపై కాంగ్రెస్ ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ(ఎం) కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో అనేక మౌలిక సమస్యలు దర్శనమిస్తున్నాయని, ఇన్‌చార్జీ ల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని తెలిపారు. వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకోసం గ్రామ స్థాయిలో ఉద్యమాలు చేసి ప్రజలను చేతన్యం పరచాలని కోరారు. లోకసభ ఎన్నికలో కాంగ్రెస్ చేసిన కొన్ని తప్పిదాల కారణంగా రాష్టంలో బీజేపీ బలపడుతుందన్నారు. పూర్తి స్థాయిలో మెజార్టీ రాకపోయినప్పటికి బీజేపీ గత విధానాలే అవలంబిస్తున్నదని వాటిని ఉద్యమాల ద్వారా ఎండగట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కలిసొచ్చే పార్టీలను కలుపుకొనిపోయి ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేయాలన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణా మాఫీ పూర్తి స్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. రుణా మాఫీలో ఎలాంటి షరతులు పెట్టొద్దన్నారు. కౌలు రైతులను కూడా అదుకోవలన్నారు. రైతు భరోసా పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. పంటల సాగుకు అవసరమైన పెట్టుబడులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో ప్రాజెక్టులకు నిధులు తక్కువగా కేటాయించారన్నారు. డీపీఆర్ అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం మెరుగు పర్చి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, మహమ్మద్ హాషం, తదితరులు పాల్గొన్నారు.





- పల్లెల్లో జోరుగా పంచాయతీ సందడి
- రిజర్వేషన్లపై వాడీవేడిగా చర్చ
- గొల్లగూడెంలో ప్ర ప్రథమంగా ఎన్నికలు
- గత రిజర్వేషన్లు కొనసాగుతాయన్న విశ్వాసంతో ముమ్మర ప్రయత్నాలు

గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టడంతో గ్రామపంచాయతీలలో సందడి మొదలైంది. అదే కోవలో రిజర్వేషన్లపై కూడా వాడివేడిగా చర్చ కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో ఏ నలుగురు కలిసినా మన గ్రామం ఏ రిజర్వేషన్ అవుతుంది. ఎవరు పోటీ చేస్తున్నారు.. ఎవరైతే బాగుంటుందన్న అంశాల మీద జోరుగా చర్చించుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక్కొక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండే నలుగురైదుగురు సర్పంచ్ పదవిని ఆశిస్తున్నారు. అందువల్ల రిజర్వేషన్లు తమకు కలిస్తే పోటీలో ఉండాలని ఇప్పటి నుండే తమ లెక్కలు వేసుకుంటున్నారు.

సందడే సందడి..

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గత రిజర్వేషన్లే కొనసాగుతాయని సూచనప్రాయంగా తెలిపింది. దీంతో గత ఎన్నికల్లో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు, ఆసక్తి గల అభ్యర్థులు పోటీపడుతున్నారు.

2015లో నెల్లిబండ, చందంపల్లి, చందుపట్ల, కడపర్తి, నోముల, తాటికల్ గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. 2019లో మండలంలోని పాలెం, గోరింకలపల్లి, వల్లభాపురం, నడిగూడెం, మోదిని గూడెం, మర్రురు, ఓగోడు, మంగళపల్లి, మండలాపురం, నరసింహపురం గ్రామాలకు నిర్వహించారు. చందంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గొల్లగూడెంకు మాత్రం నేటికీ ఎన్నికలు జరగలేదు.

గత రిజర్వేషన్ల వివరాలు ఇవే..

2015లో జరిగిన ఎన్నికల్లో కడపర్తి జనరల్ మహిళ, చందంపల్లి ఎస్సీ మహిళ, తాటికల్ బీసీ మహిళ, నోముల బీసీ మహిళ, నెల్లిబండ ఎస్సీ మహిళా, చందుపట్ల ఎస్సీ జనరల్ గా ఎన్నికలు నిర్వహించారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో మండలాన్ని యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లు నిర్ణయించడం వల్ల 17 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేసి 10 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు.

2019 ఎన్నికలలో 17 గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి ..

నెల్లిబండ ఎస్సీ జనరల్, పాలెం ఎస్సీ మహిళ, గోరింకలపల్లి ఎస్సీ జనరల్, చందంపల్లి ఎస్సీ మహిళా, వల్లభాపురం బీసీ మహిళ, నడిగూడెం బీసీ జనరల్, మోదిని గూడెం బీసీ జనరల్, మర్రూర్ బీసీ జనరల్, ఒగోడు బిసి మహిళ, మంగళపల్లి జనరల్, చందుపట్ల జనరల్ మహిళ, మండలాపురం జనరల్ మహిళ, కడపర్తి జనరల్, నోముల జనరల్ మహిళ, నరసింహపురం జనరల్, తాటికల్ జనరల్, గొల్లగూడెం జనరల్ మహిళ గా ఎన్నికల నిర్వహించారు. ఇదే రిజర్వేషన్లు కొనసాగుతాయని ప్రభుత్వం సూచనప్రాయంగా తెలపడంతో ఆసక్తిగల అభ్యర్థులు తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటున్నారు.

ఎన్నికలు జరగని గ్రామపంచాయతీ గొల్లగూడెం

2018 ఆగస్టులో చందంపల్లి గ్రామపంచాయతీ నుండి గొల్లగూడెం గ్రామాన్ని విడదీసి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. కానీ అప్పటికే చందంపల్లి గ్రామ పంచాయితీ కి పాలకవర్గం ఉండటంతో 2019లో గొల్లగూడెం గ్రామ పంచాయతీకి రిజర్వేషన్ నిర్ణయించినా ఎన్నికలు నిర్వహించలేదు. ఈసారి గొల్లగూడెం గ్రామంలో ప్రథమ పౌరుని ఎన్నుకునే ఎన్నికల పోరు జరగనుంది.



43,130 రైతు కుటుంబాలకు రుణమాఫీ

- 50409 బ్యాంకు ఖాతాల్లో 503.89 కోట్ల జమ
- నేటి నుండి అన్ని మండల వ్యవసాయ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగం
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రైతు రుణమాఫీలో భాగంగా నల్గొండ జిల్లాలో రెండవ విడత లక్షన్నర లోపు రుణాలు ఉన్న 43,130 రైతు కుటుంబాలకు సంబంధించిన 50,409 బ్యాంకు ఖాతాలలో 503.89 కోట్ల రూపాయల రుణాలు మాఫీ కానున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు . ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర శాసనసభ నుండి లక్షన్నర రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయాదిత్య భవన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత జిల్లాలో లక్ష రూపాయలలోపు రుణాలున్న 78757 రైతు కుటుంబాలకు సంబంధించి 83121 బ్యాంకు ఖాతాల్లో రూ.481.63 కోట్ల రుణమాఫీ జమచేసినట్టు తెలిపారు. రెండో విడత రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర రూపాయల లోపు రుణ మాఫీలో భాగంగా,6198 కోట్ల రూపాయలు విడుదల కాగా ఒక్క నల్గొండ జిల్లాకే 503.89 కోట్ల వచ్చాయని వెల్లడించారు. ఆగస్టు నాటికి రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ సైతం జరగనుందని తెలిపారు. మొదటి విడత 481 కోట్లకు గాను 465 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని, సాంకేతిక కారణాల వల్ల కేవలం 456 బ్యాంకు ఖాతాలలో మాత్రం రుణమాఫీ కాలేదని అయన వెల్లడించారు. రెండో విడత లక్షన్నర రూపాయల లోపు రుణమాఫీలో భాగంగా బుధవారం నుండి అన్ని మండలాలలో వ్యవసాయ అధికారుల కార్యాలయాల్లో వచ్చే సోమవారం వరకు రుణమాఫీ ఫిర్యాదుల విభాగాన్ని నిరంతరం నడిచేలా చూడాలన్నారు. అదేవిధంగా బ్యాంకులలో సైతం ఒక నోడల్ అధికారిని ప్రత్యేకంగా రుణమాఫీ కోసం ఏర్పాటు చేసి ఎవరైనా రైతులు రుణమాఫీ విషయమై వచ్చేవారికి అకౌంట్లు పరిశీలించి వారికి తెలియజేయాలని ఆదేశించారు. రుణాల రెన్యువల్ పై సైతం బ్యాంకర్లు వ్యవసాయ అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మొదటి విడత 84 వేల బ్యాంకు ఖాతాలకు గాను ఇప్పటివరకు 23 వేల బ్యాంకు ఖాతాలకు రుణాలు రెన్యువల్ చేసి 158 కోట్ల రూపాయలు రెన్యువల్ చేశామని వెల్లడించారు. తక్కిన అకౌంట్లకు సైతం ఆగస్టు 9 వరకు రుణాలు రెన్యువల్ చేయాలని ఆదేశించారు. రెండవ విడత లక్షన్నర లోపు రుణాల మాఫీ సందర్భంగా అన్ని అకౌంట్లకు రుణాలను రెన్యూవల్ చేయాల్సిందిగా ఆదేశించారు. డీసీఎంఎస్ చైర్మెన్ బోల్ల వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మెన్, మాజీ జెడ్పీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

చాలా సంతోషంగా ఉంది....

అంతకుముందు జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అయిన పలువురు రైతులు మాట్లాడుతూ ఒకేసారి తమకు లక్ష, లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడం సంతోషంగా ఉందని రైతులు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో వీక్షించే ఏర్పాటును అధికారులు చేశారు.


జీపీ కార్మికుల, ఆశావర్కర్ల అరెస్టు పట్ల సీపీఐ(ఎం) ఖండన

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్స్ తమ సమస్యల పరిష్కారం ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న వారిని, ఆ యూనియన్ల నాయకులను అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేయడం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టే కార్మికుల పట్ల నిర్బంధించడం సరికాదని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పోరాటాలు చేయకుండా ముందస్తుల అరెస్టు చేయిస్తుందని ఆరోపించారు. హక్కుల కోసం పోరాడే కార్మికులు అక్రమ కేసులకు, నిర్బంధాలకు భయపడరని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తారని హెచ్చరించారు. అక్రమ కేసులు, నిర్బంధాలను ప్రభుత్వం మానుకోవాలని, లేని పక్షంలో గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ముందస్తుగా అరెస్ట్ చేసిన కార్మికులను, నాయకులను బేషరతుగా విడుదల చేయాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సాగర్ జలాశయానికి 1,55,716 క్యూసెక్కుల ఇన్ ఫ్లో



నవతెలంగాణ-నాగార్జున సాగర్

శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతుంది.దీంతో జలాశయం 5క్రష్ట్ గేట్ల ద్వారా మరియు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ దిగువన ఉన్న నాగార్జున సాగర్ రిజర్వాయర్ కు 1,55,716 క్యూసెక్కుల వరద నీరు జలాశయం లోకి వచ్చి చేరుతుంది. సాగర్ జలాశయం క్రమ క్రమంగా పెరిగుతుంది. దీనితో జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 517.20 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 144.2194 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి కాలువ ద్వారా 5944 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 800 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, ఎడమ కాలువ ,లోలేవల్ కెనాల్ ద్వారా ఎలాంటి నీటి విడుదల లేదు.జలాశయం నుండి మొత్తం 6744క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ గట్టికొప్పుల రాంరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా మండలంలోని తడకమల్ల గ్రామంలో స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికే కాకుండా దేశంలో అనేక పోరాటాలకు దీక్సూచిగా, ఆదర్శంగా నిలిచినా తెలంగాణ రైతాంగా పోరాట స్ఫూర్తి తో అమరవీరులు చూపిన విప్లవకర మార్గంలో ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ఈ పోరాటాలకు ప్రజా సమస్యల అధ్యయనం చేసి ముందుకు వెళ్లాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీలకు ఎదురుదెబ్బలు, ఆటంకాలు కొత్తకావని ఇలాంటి అనేక సందర్భాలను అధిగమించి మళ్ళీ విజయం సాధించి ప్రజల కోసం నిలబడ్డ చరిత్ర ఎర్రజెండా కు ఉందని గుర్తు చేశారు. ప్రజలకు అనేక హామీలను ఇచ్చి అధికారం వచ్చిన తరువాత వాటిని అమలు చేయని ఈ ప్రభుత్వాలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. రాంరెడ్డి మిర్యాలగూడ తాలూకాలో పేద కూలీల పక్షాన పోరాడి వారి హక్కుల సాధన కోసం భూస్వాములతో రణం చేసి ఈ ప్రాంతం లో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, రెమడాల పరుశురాములు, మాజీ సర్పంచ్ సైదమ్మ, శాఖ కార్యదర్శి జిల్లా నగేష్, కార్యదర్శులు కుమ్మరి సైదులు, గుంటి శ్రీను, పుల్లయ్య, జిల్లోజు శ్రీను, ఉన్నం వెంకటేశ్వర్లు, చౌగాని వెంకన్న, ఆశీర్వాదం, గట్టికొప్పుల రాంరెడ్డి పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అహంకారపూరిత వైఖరి నశించాలి

నవతెలంగాణ- దేవరకొండ



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అహంకరిత వైఖరి నశించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పట్టణంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అన్నారు. జిల్లాను ఫ్లోరైడ్ రహితగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ,జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డిది అని గుర్తు చేశారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లాకు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మదు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాదర్ బాబా, సత్తార్, నల్లాగసు సత్యనారాయణ, చంద్రమౌళి, నజీర్, ఆడరపు హరికృష్ణ, సబావత్ నరహరి, బాబా, మైబెల్లి, షేక్ జామిర్, తరి గోవర్దన్,అందుగుల సైదులు, పెద్దులు, సన్నీ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

డీపీఈడీ, బీపీఈడీ ఫలితాలు విడుదల

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ , బ్యాచిలర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ , మూడు, రెండు, ఒకటి సెమిస్టర్ల బ్యాక్లాగ్ ఫలితాలను రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి మంగళవారం విడుదల చేశారు. డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల్లో 62 శాతం ఉత్తీర్ణత సాధించగా, బ్యాచిలర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ లో 83.4 శాతం శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా .ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయ వెబ్సైట్లో అందుబాటులో వచ్చినట్లు కంట్రోలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కంట్రోలర్లు డా లక్ష్మీ ప్రభ, శ్రీమతి డి సంధ్యారాణి పాల్గొన్నారు.

డ్రగ్స్‌నివారణపై అవగాహన

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పోలీసులు మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్, గంజాయి, గుట్కా, మాదకద్రవ్యాల వంటి మత్తు పదార్థాల పైన విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపిన అడుగుజాడల్లోనే నడవాలన్నారు ప్రతి విద్యార్థి చదువే లక్ష్యంగా పెట్టుకొని చదువుతూ ముందుకు వెళ్లాలన్నారు. డ్రగ్స్, గంజాయి, గుట్కా, సైబర్ నేరాలకు మాదక ద్రవ్యాల వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు అలవాట్ల వలన సమాజంలో జరిగే నష్టాలను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లింలు భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లింలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సీతారాంపురం మస్జీద్ అర్ఫాత్ (చిన్న మసీద్)లో ముస్లిం మైనారిటీ మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం , పర్యావరణ పరిరక్షణ కోసం 'నేను నా మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛంధ కార్యక్రమాలకు మిర్యాలగూడ నియోజకవర్గ మైనారిటీ సోదరుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆగస్టు 11న తమ బాధ్యతగా అవంతిపురం లోని ఈద్గా పరిసరాలలో 2వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఆగస్టు 15 ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కూడా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు , పెద్దలు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

గంజాయి నిందితుల అరెస్టు

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్



గంజాయి విక్రయాలు, కొనుగోలు చేస్తున్న 13 మంది వ్యక్తులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన చల్లా శివ నాగరాజు, మంజుల లక్ష్మి, దుర్గారావు అనే వ్యక్తులు సోమవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో కొందరు వ్యక్తులకు గంజాయి అమ్ముతున్నట్లు తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వహించి 13 మంది వ్యక్తులను పట్టుకున్నారు. గంజాయి విక్రయిస్తున్న వారితోపాటు కొనుగోలు చేస్తున్న బీహార్‌కు చెందిన లాలు కుమార్, మిర్యాలగూడకు చెందిన షేక్ సమీర్, తరుణ్, లైటింగ్ సమీర్, జంక్ తండకు చెందిన సిరిపాటి రవీందర్, దుద్దుడుకు అంజి, అవంతిపురం గ్రామానికి చెందిన చెలిమండ్ల సుభాష్, శివాజీ, రాళ్ల వాగు తండ గ్రామానికి చెందిన ధీరావత్ ఉపేందర్, కిష్టాపురం గ్రామానికి చెందిన మీసాల ప్రవీణ్‌లను అరెస్టు చేసి కోర్టుకు డిమాండ్ చేసినట్లు తెలిపారు. గంజాయి విక్రయాలు, కొనుగోళ్లకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, ఎస్సై నరేష్ కుమార్, ఏఎస్ఐ గిరి, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ఓట్లన్ని ఒకే వార్డులో ఉండాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఒకే కుటుంబంలోని ఓట్లన్ని ఒకే కాలనీలోని ఇంటి నెంబర్ క్రమ సంఖ్య ఆధారంగా ఒకే వార్డులో ఓట్లు ఉండేలా చర్యలు తీసుకోని ఓట్లర జాబితా సవరణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. మంగళవారం సంఘం కార్యకర్తలతో కలిసి ఓటర్ జాబితా సవరణ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతకి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల గుర్తులు కాకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసే స్వతంత్ర గుర్తులను, వివిధ వార్డులలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి ఇబ్బందులు తలెత్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం నాయకులు ఏనిగ సంతోష్ రెడ్డి, దరావత్ వెంకటేష్ నాయక్, భాషివంగు సునిల్, చెరుకు నగేష్, మధుసూదన్, స్టాలిన్ పాల్గొన్నారు.

గొట్టిపర్తి వాసికి జేఎన్టీయూ డాక్టరేట్




నవతెలంగాణ-తుంగతుర్తి

మండలంలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన చందా ఉప్పలయ్య మల్లమ్మల కుమారుడు చందా మహేష్ వ్యాయామ విద్యలో జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఈయన వ్యాయామ విద్యలో "ప్రిడక్షన్ ఆఫ్ ప్లేయింగ్ ఎబిలిటీ ఆఫ్ కబడ్డీ ప్లేయర్ అంత్రప్రోమెట్రిక్, ఫిజికల్ ఫిట్నెస్ కాంపోనెంట్స్" విభాగంలో చేసిన పరిశోధన గాను ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సునీల్ కుమార్, ప్రొఫెసర్ దిలీప్ కుమార్ ల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

కౌలు రైతుల సంగతేంటి..?

- ఎన్నికల హామీగానే ఆర్థిక భరోసా
- ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయని ప్రభుత్వం
- భూమి ఉన్న రైతులకే రైతుభరోసా అమలు
- అయోమయంలో కౌలురైతులు
- కౌలు రైతులను గుర్తించి ఆర్థిక భరోసా కల్పించాలని వేడుకోలు
- రాష్ట్రంలోనే అత్యధిక కౌలురైతులున్న జిల్లాగా ఉమ్మడి నల్లగొండ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

కౌలురైతులకూ ఆర్థిక భరోసా కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకుండా.. ఎన్నికల హామీగానే మిగిలిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నా.. కౌలు రైతుల ఊసే ఎత్తకపోవడం గమనార్హం. తమకూ ఎంతో కొంత మేలు జరుగుతుందని ఆశించిన కౌలు రైతుల కలలు కల్లలుగా మిగిలిపోయాయి. ఈ వానాకాలం సీజన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ మార్గదర్శకాలను విడుదల చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కౌలు రైతులు వేడుకుంటున్నారు. నల్గొండ జిల్లాలో ఒకవైపు సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోను మరోవైపు సూర్యాపేట జిల్లాలో గోదావరి జలాలు వస్తుండడంతో కౌలు రైతుల సంఖ్య పెద్ద ఎత్తున పెరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కౌలు రైతుల సంఖ్య ఎక్కువగా ఉంది. సుమారు రెండు లక్షలకుపైగా కౌలు రైతులు ఉన్నారు. వీరు దాదాపు 6 లక్షల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భూములను కౌలుకు తీసుకొని వరితో పాటు ఇతర మెట్ట పంటలను సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు కేవలం భూమి ఉన్న రైతులకే వర్తించింది. కౌలు దారులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు. దీంతో చాలామంది ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటలకు చీడపీడలు ఆశించినప్పుడు నష్టపోయి ఆర్థిక ఇబ్బందులతో బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి నెలకొంది. కేంద్ర రాష్ట్ర క్రైమ్ రికార్డుల్లోనూ మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలు కౌలు రైతుల పరిస్థితులపై అధ్యయనం చేసిన సందర్భంలోనూ అత్యధికమంది కౌలు రైతులే చనిపోతున్నారని తమ నివేదికల్లో తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42 శాతం మంది కౌలు రైతులు ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం 20 శాతం మంది మాత్రమే కవులు రైతులు ఉన్నారని ప్రభుత్వానికి తమ నివేదికల్లో తెలియజేశారు. 2014 ముందు కౌలు రైతులకు అప్పటి ప్రభుత్వాలు అధికృత కార్డులు అందజేయగా.. 2014 నుంచి వీరికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు అందడం లేదు. రాష్ట్రం ఏర్పడిన తొలి ఐదేళ్లలో అత్యధికంగా ఉమ్మడి జిల్లాలోని రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో 60 శాతం మంది కౌలు రైతులేనని విచారణ చేసిన త్రిసభ్య కమిటీ నివేదిక గతంలోనే వెల్లడించింది. సీజన్ ప్రారంభంలో పంట పెట్టుబడులకు కౌలు రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీకి రుణాలను తీసుకుంటున్నారు. ఆశించిన స్థాయిలో పంటలు పండగ నష్టపోతే ఆర్థికంగా చితికి పోతున్నారు. ప్రయివేట్ అప్పులతో పండిన పంటను తిరిగి అప్పులు ఇచ్చిన వారికే తమ ధాన్యం అమ్ముకోవాల్సి రావడంతో మద్దతు ధరకు వరి సిసీఐ కేంద్రాలలో పత్తిని అమ్ముకోలేకపోతున్నారు. వడ్డీకి డబ్బులు ఇచ్చిన వ్యాపారులు మిల్లర్లు తమ ధాన్యం కొనుగోలు చేసి తీసుకపోతున్నారని, వారిచ్చిన డబ్బులకు ఫోను మిగిలినవి రైతులకు ఇస్తున్నారు. దీనివల్ల రైతులు మద్దతు ధరకు ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకోలేక కూడా నష్టాల పాలవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం కౌలు రైతులకు ఆర్థిక సహాయంపై ప్రకటన చేయడంతో తాజాగా సీజన్ ప్రారంభం కావడంతో నల్లగొండ సూర్యపేట యాదాద్రి జిల్లాలో కౌలు రైతుల సంఖ్య సేకరణపై వ్యవసాయ శాఖ కసరత్తు ప్రారంభించింది. ప్రారంభంలోనే ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగవుతున్నాయో వివరాలను సంబంధిత శాఖ క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేసే వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులతో వివరాలు సేకరిస్తారు. ఎంతమంది అనే వివరాలను సేకరించాలని మౌఖికంగా ఆ శాఖ ఉన్నతాధికారుల నుంచి జిల్లాల హెచ్ఓడీ లకు ఆదేశాల అందినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చిన వెంటనే వీటిని ప్రభుత్వానికి నివేదించడానికి వారు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని వారి వివరాలను కచ్చితంగా సేకరించి వారికి రుణమాఫీ రైతుబంధు వంటి ఆర్థిక సహాయాన్ని అందిస్తేనే కౌలు రైతులు ఆర్థికంగా బలోపేతం అయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తగ్గుతుంది. పలు సందర్భాల్లో వామపక్ష పార్టీలు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ హామీలే తప్ప కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఆర్థిక సహాయం బ్యాంకుల్లో తక్కువ వడ్డీలకు రుణ పరపతి విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికైనా కౌలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకొని తదనుగుణంగా మార్గదర్శకాలను విడుదల చేసి వారి జీవితాల్లో వెలుగు నింపాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.



రెండో విడత 26,376 మంది రైతులకు రుణమాఫీ

- చెక్కు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ బిఎస్ లత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో రెండో విడత 26,376 మంది రైతు కుటుంబాలకు 250.07 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, సిఎస్ శాంతకుమారి తదితరులతో కలిసి రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 56,217 మంది రైతు కుటుంబాలకు 282.78 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రెండో విడత రుణమాఫీలో 26,376 మంది రైతు కుటుంబాలకు 250.07 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా రైతు రుణమాఫీ చెక్కును రైతుల చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ,ఆర్డీఓ వేణుమాధవ్ రావు, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్ డి ఎం బాపూజీ, డిసిఒ పద్మజ, వివిధ బ్యాంకు మేనేజర్లు సహకార సంఘాలు రైతులతో కలిసి పాల్గొన్నారు.

ఫొటో, విడియోగ్రాఫర్లు టెక్నాలజీతో రాణించాలి

- మాజీమంత్రి జగదీష్ రెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటో, వీడియో గ్రాఫర్లు టెక్నాలజీని ఉపయోగించుకుంటూ తమ తమ రంగాల్లో రాణించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్లో కేబీఆర్ కన్వెన్షన్‌లో తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫొటోటెక్ సంయుక్తంగా నిర్వహించిన ఫోటో ట్రేడ్ ఎక్స్పోజింగ్ స్టాల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. ఇలాంటి ఎక్స్పో తెలంగాణ రాష్ట్రంలో జరగడం చాలా అద్భుతం అని కొనియాడారు. స్టాల్స్‌లో మంచి కెమెరాలు, ఆల్బమ్స్‌తో పాటు అన్ని రకాల కెమెరాలకు సంబంధించిన వస్తువులు ఒకే వేదికలో లభించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వి3 న్యూస్ చైర్మెన్ కాశం సత్యనారాయణ గుప్తా, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావర్తి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మునగాల శైలేందర్, వ్యవస్థాపక అధ్యక్షులు వెంకరెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులకు కుట్లలాలు, నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, జిల్లా అధ్యక్షులు వసుపులేటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, ఫోటో టెక్ సీఈవో అభిమన్యు రెడ్డి, భూపాల్ కుమార్, ఓం ప్రకాష్, జూలూరు మధు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఈదయ్య మృతి

నవతెలంగాణ-మోతె

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పేరెల్లి ఈదయ్య(75) మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించి మాట్లాడారు. ఈదయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ కొండ రాములు గుగులోత్ కృష్ణ గ్రామ శాఖ కార్యదర్శి కొండ భాస్కర్ వ్యాకాస మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం రామ్మూర్తి అచ్చాలు సాలమ్మ ఈదమ్మ బుచ్చాలు ఉన్నారు.

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

- బీసీ విద్యార్థి సంఘం నేత లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఆగస్టు 6, 7న హలో బీసీ చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను విద్యానగర్ బీసీ సంఘం కార్యాలయం వద్ద విడుదల చేసి మాట్లాడారు. జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బోలి శెట్టి వీరబాబు , బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ చారి ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ బయ్య రాజేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పరాల సాయి, లింగంపల్లి మధుకర్, బీసీ యువజన సంఘం నాయకుడు పోతరాజు నవీన్, సాగార్ల అశోక్ పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా ఎండి ఫయాజ్



నవతెలంగాణ-తిరుమలగిరి

28న జరిగిన సీపీఐ విస్తృత సమావేశంలో ఎండి ఫయాజ్‌ను తిరుమలగిరి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శి ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్‌కు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లముల యాదగిరి, కంబాల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రస్తుత సీజన్‌లో గ్రామీణ ప్రాంత ప్రజలలో మరియు విద్యార్థులలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత ఉంటూ పరిశుభ్రత పాటించాలని జెడ్‌పిఎచ్ఎస్ తాటిపాముల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ వర్కర్ ఐలా సునీత ఆధ్వర్యంలో తాటిపాముల ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు టి.ప్రభాకర్, కే.సీత, డాక్టర్ ఎం. లింగయ్య, కే.సంతోష్ కుమార్, ఎన్ బాలకిషన్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్పీఆర్డీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక మిర్చి మార్కెట్ యాడ్ లో జరిగిన వికలాంగుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి)జిల్లా ద్వితీయ మహాసభలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జిల్లా అధ్యక్షులుగా అర్వ పల్లిలింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న తో పాటు మరో 12 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మానవ అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలి: ఎస్సై



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మానవ అక్రమ రవాణాని అడ్డుకోవాలని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు. మంగళవారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా, ఇతర నేరాలను గుర్తిస్తే చైల్డ్ టోల్ ఫ్రీ నెంబర్లు 100, 1098, 112 సంప్రదించాలని కోరారు. అనంతరం ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు వగ్గ సోమన్న మాట్లాడారు. అనంతరం అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈఓ రవి, ఇన్చార్జి తహసిల్దార్ లాలు, ఏపిఎం అజయ్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ కళావతి, హెచ్ఈఓ సునంద, హెల్త్ సూపర్వైజర్ సైదులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ హనీప, సిఆర్పిఎఫ్ డివిజన్ కన్వీనర్ గజ్జెల ధర్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విషజ్వరాలతో అల్లాడుతున్న గ్రామాలు

- డెంగ్యూ జ్వరంతో ఓ మహిళ మృతి
- సరైన వైద్యం అందకా మృత్యువాత పడుతున్న ప్రజలు
- ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్లు నిర్వహించాలి





నవతెలంగాణ-కోదాడరూరల్

జ్వరాలతో పలు గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. జ్వరం రాగానే గ్రామంలో ఉన్న ఆర్ఎంపీని సంప్రదిస్తున్నారు. వారు కాసులకు కక్కుర్తి పడి వారికి అనుకూలంగా ఉన్న ఆసుపత్రులలో చేర్పించి దోచుకోవడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. ప్రయివేట్ ఆస్పత్రులు వారికి తోచిన వైద్యం చేసి వేలకు వేలు దండుకుంటున్నారు. తీరా పరిస్థితి విషమించే సరికి ఖమ్మం, హైదరాబాద్ వెళ్లాలంటూ హడావిడి చేస్తారు. తీరా అక్కడికి వెళ్లిన తరువాత మొదటి నుండి సరైన వైద్యం అందకా బాధితులు మృత్యువాత పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. అదే ఘటన అనంతగిరి మండలంలో చోటుచేసుకుంది. అనంతగిరి మండలం వెంకట్రామాపురంలో నివాసముంటున్న పర్రె వీరబాబు అదే గ్రామానికి చెందిన రేవెళ్ల సాయి తేజను వివాహమాడాడు. పెండ్లి అయి 10 నెలలు కావస్తుంది. పొట్టకూటి కోసమని చెప్పి నిజామాబాద్ జిల్లాలో కూలి పనుల కోసం గత 20 రోజుల క్రితం వెళ్లారు. అక్కడ సాయి తేజకు జ్వరంగా ఉండడంతో తిరిగి తమ గ్రామం వెంకట్రాపురంకు వచ్చారు. కానీ జ్వరం తగ్గకపోవడంతో ఈనెల 23న కోదాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు డెంగ్యూగా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో హైదరాబాద్‌లో ఓ పయివేట్ ఆసుపత్రికి తరలించారు. తన భార్య బతకాలని తనకు ఉన్న ఇల్లు తాకట్టుపెట్టి ఏడు లక్షల రూపాయల వరకు అప్పు తీసుకువచ్చి వైద్యం చేయించాడు. కానీ చివరకు ఈ నెల 28న తారీఖున సాయి తేజ మరణించింది. అందిన కాడికి దోచుకున్న ప్రైవేట్ ఆస్పత్రులు తిరిగి తన భార్యను శవంగా అప్పజెప్పడంతో భర్త కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రయివేట్ ఆస్పత్రుల నిర్లక్ష్యం కరణంగానే తన భార్య చనిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనలాగా మరి ఎవరికి జరగకూడదని దయచేసి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో హెల్త్ క్యాంపులో ఏర్పాటు చేసి పేదోడికి వైద్యం అందించాలని వీరబాబు సోషల్ మీడియా వేదికగా వేడుకున్నాడు.

జీపీ కార్మికుల ముందస్తు అరెస్టులు



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆత్మకూర్ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ ధర్నా వెళుతున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో గ్రామ పంచాయతి యూనియన్ అధ్యక్షులు నీలం అశోక్, నాయకులు మండల వీరన్న, మాతంగి నాగయ్య, బొడ్డు పిచ్చ య్య, ములకలపల్లి సైదమ్మ, మేడి వెంకన్న, బొడ్డు ఐలయ్య, నాగమ్మ, ములకలపల్లి పిచ్చయ్య, గడ్డం సంధ్య, సాకాని రాము ఉన్నారు.

మఠంపల్లి: హైదరాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న సిఐటియు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీఐటీయూ మఠంపల్లి మండల కన్వీనర్ సయ్యద్ రాన్ మియా, సామెలు, చార్లెస్, వెంకట్వశ్వర్లు ఉన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం అక్రమమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను ఖండించారు. మంగళవారం స్థానికంగా ఆయన పోలీసుల అదుపులో ఉన్న కార్మికులను పరామర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షేక్ అస్సాన్ మియా, లక్కమల రత్నం,తురక నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, కొండలు, ప్రసాదు, చాటయ్యవీరారెడ్డి ,శ్రీను, పొదిళ్ల నాగరాజు, కొండలు, సైదా ,సరిత, వెంకన్న పాల్గొన్నారు.

నాగారం: మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ముందస్తు అరెస్టులు చేసినట్టు ఏఎస్ఐ వెంకట రాములు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో గ్రామపంచాయతీ సిబ్బంది మండల ప్రధాన కార్యదర్శి ఎస్.నాగ చారి ఉపాధ్యక్షులు చిప్పలపల్లి మల్లయ్య ఈదుల యాదగిరి మైనర్ సతీష్ వడ్డే యాదగిరి సత్తయ్య ఉన్నారు.

మునగాల: జీపీ కార్మికుల చలో హైదరాబాద్ ధర్నాను పోలీసులు అడ్డుకోవటం బాధాకరమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం అన్నారు. మంగళవారం దర్నాకు వెళ్ళుతున్న కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టు చేసినవారిలో గ్రామ పంచాయతీ మండల అధ్యక్షులు ఎల్ నాగార్జున, ధారా రవి, సిహెచ్ వెంకటేష్, రాజేష్, రేణుక, ఉద యమా, నాగలక్ష్మి బిక్షం దుర్గయ్య పాల్గొన్నారు.

నేడు అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి



- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.31 శాతం నిధులు కేటాయించడం అన్యాయమని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ నేడు అసెంబ్లీ ముట్టడి స్తున్నామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర కోతలను మిగిల్చారని ఆరోపించారు. సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి అభివృద్ధి చేయాలంటే కనీసం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, జిల్లా కోశాధికారి బండి రవి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, వీరబోయిన లింగయ్య, బాణాల వినోద్ రెడ్డి, దండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలపై బాధ్యతతో వ్యవహరించాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

సూర్యాపేట జిల్లా వ్యాప్తతంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ మహిళా సమాఖ్య బాధ్యతాయుతగా వ్యవహరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయం ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మహిళా సమాఖ్య బలోపేతానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి ఉప్పతల కోటమ్మ అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం మహిళా సమాఖ్య నాయకురాలు పశ్య పిచ్చమ్మ సాతూరు అలివేలు యల్లావుల ఉమ, రెమిడాల జయసుధ, భీమిశెట్టి పద్మ ,సుందరి పద్మ ,రావిరాల భ్రమరాంబ, నూతన గంటి నరసమ్మ పాల్గొన్నారు.

'సంస్కృతి సంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ'



నవతెలంగాణ-తుంగతుర్తి


తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనరసమ్మ అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని పాఠశాలలో మంగళవారం బోనాల సంబరాలను నిర్వహించి మాట్లాడారు. విద్యార్థినిలు బోనాలను నెత్తిన ఎత్తుకొని చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థి రిషికేష్ వేసిన పోతరాజు వేషం ఆకట్టుకుంది. ఇలాంటి పండుగలు పాఠశాలలో జరపడంతో విద్యార్థులకు మనసంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే వాళ్ళం అవుతామని వారసత్వం అందించిన వారు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గుండ్ల అంజనేయులు, రమాదేవి, మంజుల పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

బుధవారం | జులై 31, 2024 | www.navatelangana.com

పటేల్ రమేశ్‌రెడ్డికి సన్మానం
నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ఇటీవల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన పటేల్ రమేశ్‌రెడ్డిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్యా యాదవ్ మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని పర్యాటకశాఖ కార్యాలయంలో శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.రాచకొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని కోరారు.గత ముఖ్యమంత్రి రాచకొండ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసినట్లు గుర్తు చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాచకొండను అభివృద్ధి పరిచేందుకు కృతనిత్యంతో ఉన్నందున మీ వంతు ప్రయత్నం చేయాలని కోరారు.

యాదాద్రీశుని సన్నిధిలో ప్రముఖులు
నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనారసింహ స్వామిని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ టి.రంగారావు ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషనర్ సభ్యులు దర్శించుకున్నారు.వారితో పాటు ఉమ్మడి రాష్ట్రం మాజీ డీజీపీ హెచ్‌జె దొర కూడా లక్ష్మీనరసింహున్ని దర్శించుకున్నారు వారికి ఈఓ భాస్కర్‌రావు దర్శన ఏర్పాట్లు చేసి దైవదర్శనం అనంతరం ఆశీర్వచన మండపం వద్ద వేద పండితుల వేద ఆశీర్వచనాన్ని చేపట్టారు.అనంతరం వారికి స్వామివారి ప్రసాదం అందజేశారు.



విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినతి
నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హనుమంతు కే జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో పాఠశాలల స్థితిగతులపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలోఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, రాష్ట్ర నాయకులు బూడిద శ్రావణ్‌కుమార్, జిల్లా నాయకులు తుంగ శ్రావణ్‌కుమార్, బరిగె శివ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూర్, అక్కంపల్లి, టేకులసోమారం గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన చెక్కులను తొడిమెల సత్యనారాయణకు రూ.60 వేలు, చిట్టెడి సత్తమ్మకు రూ.33 వేలు, రచ్చ పరమేష్‌కు 25 వేలు, గొడుగు నర్సింహకు రూ.5,500 లు,దేప వెంకటరెడ్డికి రూ.30 వేలు, చేగూరి జంగయ్యకు రూ.37,500 లు,బుచ్చిరెడ్డికి రూ.60 వేలు, కొంతం యాదయ్యకు రూ.13 వేల చొప్పున మంజూరైన చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, దేశిరెడ్డి వీరారెడ్డి, నిమ్మల కృష్ణ,బుర్ర నర్సింహ, సుక్క ముత్యాలు, కోడితాల కర్నాకర్, కొప్పుల బాలరాజు, సుంకిశాలపరమేష్, పోలేపాక నర్సింహ,ఎట్టయ్య, మత్స్యగిరి,అంజయ్య, ప్రభాకర్,పాండు,వంశీ పాల్గొన్నారు.

జిల్లా సదస్సుకు తరలిన సీపీఐ(ఎం) శ్రేణులు
నవతెలంగాణ-ఆలేరుటౌన్



వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సీపీఐఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ సదస్సు సమావేశానికి తరలి వెళ్లారు. వలిగొండకు తరలివెళ్లిన వారిలో మండలనాయకులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు, గణగాని మల్లేశం, బండశ్రీనివాస్,చౌడబోయినయాదగిరి, చెన్నరాజేష్, దండు ఐలయ్య ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి
నవతెలంగాణ-బీబీనగర్



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని రహీంఖాన్ గూడం గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం భూదాన్ పోచంపల్లి మండలకేంద్రానికి చెందిన పద్మచేరి నరసింహ (55)బీబీనగర్ మండలకేంద్రంలో రోజు కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు, కాగా మంగళవారం ఉదయం తన సోదరుడు మృతి చెందాడని సమాచారం అందడంతో తన ద్విచక్ర వాహనంపై పోచంపల్లి కి వెళ్లే క్రమంలో రహీంఖాన్‌గూడం గ్రామ సమీపాన ఉన్న మూల మలుపు వద్ద ఎదురుగా మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు ఎదురుగా రావడంతో ఢీకొట్టాడు.దీంతో నర్సింహకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదంలో బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన ఆశ్రమపాఠశాలలో అడ్మిషన్లు ...
నవతెలంగాణ-సంస్థాన్నారాయణపురం

మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ గ్రూపులో చదివే విద్యార్థులకు అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఒర్జినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

పరిసర గ్రామ ప్రజలకు విజ్ఞప్తి
నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్, వలిగొండ, నాగారం గ్రామాల మధ్య ఉన్న రైల్వేగేటు (గేట్ నెంబర్ 16)లో పనులు (31/8-9) జరుగుతున్నందున రైల్వే గేట్‌ను రెండు రోజులు అనగా తేదీ 31-07-2024 నుండి 1-8-2024 వరకు తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుందని దక్షిణమధ్య రైల్వే అధికారులు మంగళవారం తెలిపారు.ఈ గేటు నుండి ఎలాంటి రాకపోకలు జరపబడవు కావున ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి దానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకొని ప్రయాణించాలని కోరారు.గేటు పనులు జరుగుతున్నందున వాహనదారులు, ప్రజలంతా సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు
- చేనేత సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ నేత

నవతెలంగాణ-రామన్నపేట



చేనేత సమస్యలపై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే నకిరేకల్ వేముల వీరేశం ప్రస్తావించి పరిస్కారం చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం నిజంగా అభినందనీయమని, వేములకు రాష్ట్ర చేనేత వృత్తిదారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహనేత అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చేనేత పరిశ్రమ ప్రస్తుతం చాలా దయనీయంగా మారిందన్నారు.పదేండ్లుగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు లేక సంఘాలు నిర్వీర్యమయ్యాయని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు పునర్జీవనం తేవాలని, చేనేత పనిలో ఉన్న ప్రతి ఒక్కరికి జియోట్యాగ్ నెంబర్ ఇవ్వాలని, చేనేత సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్ దగ్గర పేరుకు పోయిన నేత వస్త్రాలను టెస్కో పునరుద్ధరణ చేసి కొనుగోలు చెయ్యాలని కోరారు. చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు మండల సిపిఐ పార్టీవిస్తృత కౌన్సిల్ సమావేశం చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు వెనుకబడిన ఆలేరు కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని ఆందోళనలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.అప్పటి ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయుటకు సుముఖంగా ఉండి హామీ ఇచ్చారని, ఆలేరుతో పాటు మోటకొండూర్, ఆత్మకూర్, గుండాల,రాజపేట మండ లాలను చేర్చి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. తక్షణ డివిజన్ ఏర్పాటు కోరుతూ ఈనెల 5వ తేదీన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఒకరోజు ఉపవాస దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు ఐలి సత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,నాయకులు మాటూరి జానమ్మ పోతు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని ఎదిరించడానికి ప్రగతిశీల శక్తులు ఏకం కావాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-వలిగొండ



రాష్ట్రం, దేశవ్యాప్తంగా పెరుగుతున్న బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు.మంగళవారం సాయి గణేష్‌ఫంక్షన్‌హాల్‌లో జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని, ప్రజా ఉద్యమాలు చేస్తున్న తరుణంలో సీపీఐ(ఎం) కార్యకర్తలు కదిలి ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు మాట్లాడితే ఉపయోగం లేదన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా మాటలకే పరిమితమై ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని విమర్శించారు.నూతన రేషన్‌కార్డుల పై వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, జెల్లెల పెంటయ్య బొడ్డుపల్లి వెంకటేష్, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బండారు నర్సింహ, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, బూరుగు కృష్ణారెడ్డి, మద్దెపురం రాజు, గుండు వెంకటనర్సు, గడ్డం వెంకటేష్, అవ్వరు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, గాడి శ్రీనివాస్, బురు అనిల్, వేముల భిక్షం, మండల నాయకులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, చీరిక శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కవుడే సురేష్, గర్దాసు నరసింహ, కందాడి సత్తిరెడ్డి, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో జీపీ ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు
నవతెలంగాణ-మోటకొండూర్

అక్రమఅరెస్టులతో జీపీ ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు హెచ్చరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు అతి ప్రమాదకరంగా ఉన్న మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీసవేతనాల పెంపుకు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు అమలు చేయాలని ఉద్యోగ భద్రతతో పాటు తదితర అంశాలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునివ్వగా



భువనగిరిలో..

ముందస్తుగా మంగళవారం ఎస్సై పాండు ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులను, గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అక్రఅరెస్టులతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరన్నారు. మాకు నిర్బంధాలు అరెస్టులు కొత్తేమీ కావని శాంతియుతంగా పోరాటం చేస్తుంటే అరెస్టు చేయడం సరికాదన్నారు.ఎండ్ల తరబడి మోరీల దుర్వాసనను తట్టుకొని కుక్కలు చనిపోయిన పందులు చనిపోయిన ఎలాంటి చెడుపదార్థాలు అయినా ముట్టుకొని ప్రజలను ఆరోగ్యాల బారిన పడకుండా చూస్తూ పనిచేస్తు చెమటను దారపోస్తున్నామని తెలిపారు.అరెస్టయిన వారిలో గ్రామపంచాయతీ ఎంపాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ఇన్‌చార్జి అధ్యక్షులు గోసంగి పరమేష్, కార్యదర్శి బుగ్గ శ్రీశైలం, బోగారం వీరస్వామి, మారబోయిన అశోక్, బోట్ల లక్ష్మీనరసింహ, కొల్లూరు మల్లేష్, బోగారం భిక్షపతి, వంగపల్లి దయాకర్, పానుగంటి లక్ష్మీ నరసింహ, గిరిపోయిన పెద్దులు, భువనగిరి వెంకటయ్య, వంగపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

గుండాల: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ వర్కర్ల అక్రమ అరెస్టులను సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ఖండించారు. గ్రామ పంచాయతీ కార్మికులను అరెస్టు చేసి గుండాల మండల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల ఉపాధ్యక్షుడు ఇటికాల పరుశరాములు, అన్నెపర్తి గిరిబాబు, మారోజు నర్సింహాచారి, సిరిపురం యాదగిరి, మహంకాళి సురేష్,ఎర్ర భానుచందర్, ఎర్ర స్వామి, పాలడుగు పద్మ,బట్టు యాదగిరి, చెట్టుపల్లి రమేష్,దిండిగాల మధు,వంగాల బాలయ్య,బందెల బుచ్చమ్మ,గడ్డం మంజుల,అల్లె మల్లేష్,బందెల వెంకటయ్య, ఎర్రబెల్లి సోమయ్య పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్: గ్రామపంచాయతీ కార్మికుల, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలని శాంతి యుతంగా హైదరాబాదుకు వెళ్లి కమిషనర్లకు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న కార్మికులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అనేక హామీలు ఇచ్చినప్పటికీ కార్మికులకు అధికారంలోకి వచ్చిన తర్వాత చేసింది ఏం లేదని అన్నారు. ప్రజాపాలన అంటూనే ఈ ప్రభుత్వం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నిర్బంధించడం దేనికి సంకేతమని తెలిపారు. కార్మికుల పక్షాన పోరాడే వారిని నిర్బంధించడం కాదన్నారు.



మోటకొండూర్‌లో..



ఆత్మకూరుఎంలో..

ఆత్మకూరుఎం: ఆశాకార్యకర్తలను, గ్రామ పంచాయతీ కార్మికులను, ఎంఈఓ సిబ్బందితో పాటు సీఐటీయూ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్‌ను అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా వారిని స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్, ఆశా కార్యకర్తలు రాచమల్ల సరిత, అలివేల, షాహినా, శిరీష, పద్మ, రజిత గ్రామపంచాయతీ కార్మికులు కాల్వల లక్ష్మయ్య, మామిడి లక్ష్మయ్య ఎంఈఓ సిబ్బంది మురారి శెట్టి వెంకటేశ్వర్లు, తవిటి ఉదయ్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత
- రైతులకు మేలు కోసం రుణమాఫీ పథకం తెచ్చింది
- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే తెలిపారు. మంగళవారం రైతు రుణ మాఫీ రెండవ విడుత నిధుల విడుదల కార్యక్రమం పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ, కోఆపరేటివ్, బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభా ప్రాంగణం నుండి సీఎంఎ.రేవంత్‌రెడ్డి రెండో విడత రుణమాఫీ నిధుల ప్రకటన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత రైతురుణమాఫీ నిధుల విడుదల పట్ల రైతులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలిపారు.మంగళవారం జిల్లాలో 17 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం కింద రైతులు ముఖ్యమంత్రి సందేశాన్ని చూశారని తెలిపారు. ఈనెల 18 న మొదటి రుణమాఫీ కింద రూ.లక్ష వరకు జిల్లాలో 36,483 మంది రైతులకు 199 కోట్లా 87 లక్షల రూపాయల రుణ మాఫీ చేశామన్నారు.ప్రస్తుతం రెండో విడత రైతు రుణమాఫీ కింద జిల్లాలో 16,143 మంది రైతు కుటుంబాలకు రూ.165, 8729511 ం రుణమాఫీ చేశామన్నారు.రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందన్నారు. రుణమాఫీపై ఎలాంటి సమస్యలు వచ్చినా 08685-293312 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ప్రతి క్లస్టర్ రైతు వేదికలలో రైతులు తమ ఆధార్ వివరాలతో వ్యవసాయ విస్తరణఅధికారులను సంప్రదిస్తే వారు అన్ని విషయాలపై కావాల్సిన చర్యలు తీసుకుం టారన్నారు.బ్యాంకర్లు రుణమాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, రెన్యువల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, మంగమ్మ, మల్లేశం, శ్రీహరి, సావిత్రి తమకు రుణమాఫీ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా వాడతామని తెలిపారు. చివరగా రైతులకు రుణ మాఫీ చెక్కులను కలెక్టర్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏరువాక శాస్త్రవేత్త అనిల్‌కుమార్, జిల్లా లీడ్ మేనేజర్ శివరామకృష్ణ, జిల్లా సహకార అధికారి నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

నవాబుపేట రిజర్వాయర్ ద్వారా సాగునీరందించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-గుండాల


అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాదుల కాలువలను పూర్తిగా నిర్మించి,నవాబుపేట రిజర్వాయర్ ద్వారా మండలానికి సాగునీరు అందించాలని యాదాద్రి_ సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు.మండలకేంద్రంలోని వాసవిగార్డెన్‌లో ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా వుందని,ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా నిరుపేదలకు మొండి చేయి చూపించి పదేండ్లు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.వ్యవసాయ కార్మిక చట్టానికి,ఉపాధి హామీచట్టానికి బడ్జెట్ లో కనీస కేటాయింపులు లేవన్నారు.వికసిత్ భారత్ కాదని నిరక్షభారత్ అన్నారు.సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ గ్రామాల్లో 10 సంవత్సరాల నుండి పక్కా రోడ్ల నిర్మాణం,బీటీ రోడ్లు నిర్మాణం,బిడ్జిలను పూర్తిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమనిహరిచంద్ర, మండల కార్యవర్గ సభ్యులు గుర్రం మోహన్‌రెడ్డి, గూడెపు వెంకటయ్య,ఉప్పుల కొమరయ్య,బద్దుల శ్రీను,స్వామి,బక్కయ్య, ఏసోపు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని వినతి
నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర కన్వీనర్ మామిడిగళ్ల జాన్ బాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని కోరుతూ ఆలిండియా జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి కేసీ.వేణుగోపాల్, దీప మున్షిదాస్‌లను కోరారు. మంగళ వారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇద్దరు పార్టీ పెద్దలకు వినతిపత్రం అందించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా 40 ఏండ్లు కాంగ్రెస్‌తో మమేకమైన సంబంధం ఉన్న తనను నియమించాలని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు.

సీసీరోడ్ల నిర్మాణపనులు ప్రారంభం
నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులో కలిపి సీసీరోడ్లు, డ్రయినేజీ నిర్వహణ పనుల నిమిత్తం రూ.20 లక్షల జనరల్ ఫండ్ నిధులు కేటాయించడం జరిగిందని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళ వారం డయల్ యువర్ చైర్మెన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నజీయ రహమాన్, కైరంకొండ వెంకటేష్, మహమ్మద్ ఖాజాఅజిముద్దీన్, నాయకులు బర్రె నరేష్, సలావుద్దీన్ ,పోలిశెట్టి అనిల్‌కుమార్,సాయికిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని సీఎం కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 మాసాలవుతున్నప్పటికీ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.వివిధ దశల్లో కమిషనర్‌ను, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి చర్చించినప్పటికీ సమస్య పరిష్కారం కానందున శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 27వ తేదీ న ఇందిరాపార్క్ దగ్గర ధర్నా నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రితో అపాయింట్మెంట్ కోసం ప్రయత్నం చేస్తే సాధ్యం కానందున, సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సమయం ఇవ్వమని ముఖ్యమంత్రిని కలిసి సమస్యల తీవ్రతను తెలియజేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిషనర్‌తో మాట్లాడాలని, తర్వాత సమయం ఇస్తామని.. సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారని తెలిపారు.

రుణమాఫీతో రైతుల్లో ఆనందం
నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండవ.విడత లక్ష యాభై వేల రూపాయలు రుణమాఫీ చేయడం రైతులలో ఆనందం కలిగిందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సామ. మధుసూదన్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభించి రెండో విడత రుణమాఫీ డబ్బులను రైతు ఖాతాలో జమ చేయడం రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.గత ప్రభుత్వాలు రుణమాఫీ చేసిన వడ్డీకి సరిపోయిందని ఆరోపించారు.సీఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకున్నారన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు.ప్రజలకు కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ సామ మోహన్‌రెడ్డి,బండారు ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి
నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

గిరిజన ప్రభుత్వ బాలబాలికల హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షులు అజ్మీర కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా నరేష్, ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజునాయక్, ఉపాధ్యక్షులు బానోత్ శంకర్‌నాయక్, అశోక్, బాల్యనాయక్, బిచ్చానాయక్, గణేష్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ
నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని ఖైతాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలో 1వ తరగతి నుంచి 4వ తరగతి చదివే విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో మంగళవారం విద్యార్థులకు నోట్‌బుక్స్, మహనీయుల చిత్రపటాలను అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలోని పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేసిన కస్తూరి ఫౌండేషన్ సభ్యులు బండిగారి శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ప్రతి ఒక్క నిరుపేద విద్యార్థికి అందాలనే లక్ష్యంతో కస్తూరి ఫౌండేషన్ తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పిసాటి ఉపేందర్‌రెడ్డి,తగరం వెంకటేష్,పిల్లి శ్రీనివాస్,ముద్దం పర్వతాలు,గడ్డం శంకరయ్య,అనిల్,శ్రీకాంత్,ప్రవీణ్,రాకేష్, బాబు,సన్ని, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం నుంచి రుణమాఫీ చెక్కు అందుకున్న శోభ
నవతెలంగాణ-ఆత్మకూరుఎం



రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతులకు రుణమాఫీ రెండో విడతలో భాగంగా మంగళవారం హైదరాబాదులో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లక్ష యాభై వేల రూపాయల రుణమాఫీ చెక్కును మండలకేంద్రానికి చెందిన మహిళా రైతు లోడే శోభ అందు కున్నారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ ప్రభుత్వం రుణమాఫీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆమె సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం
నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభినందించారు. ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు బూరుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రమేష్‌లను శాలువాకప్పి సత్కరించి, ప్రెస్‌క్లబ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు నీల దయాకర్, బండెల రాములు, సాల్వేర్ అశోక్, బొక్క మాధవ రెడ్డి, జాడ సంతోష్ కుమార్, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, వేమవరం సుధీర్‌బాబు, దోమల సతీష్, రేఖ యాదయ్య పున్న వెంకటేశం,ఎస్‌కె.చాంద్, ఎండి.ఆమెర్, బత్తుల వెంకటేశం, ఆవుల నరేందర్, బొడ్డు అల్లయ్య, రామిని లక్ష్మణ్, మిర్యాల మల్లేశం, ఆవుల శ్రీధర్, పాల్గొన్నారు.

కరాటే జూడో తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం కరాటే జూడో తరగతులను కోచ్ అన్నెపు వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు కరాటే జూడో నేర్చుకోవడం వలన వారిలో మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ,



ఆత్మస్థైర్యం పెంపొందించ బడతాయన్నారు. ఆత్మరక్షణ మంచి ఆరోగ్యం పెంపొందించుకోవడానికి ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బి కవిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు ఇతరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో ప్రజాఉద్యమాల్ని ఆపలేరు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ ,ఆశా వర్కర్లను , సీఐటీయూ నాయకులను అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు ఒక ప్రకటనలో ఖండించారు. మంగళవారం చలో అసెంబ్లీ హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా నాయకులను అర్ధరాత్రి అక్రమంగా నిర్బంధించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో ఆపుతామని అనుకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఎగ్జామ్ పెట్టే విధానాన్ని రద్దు చేయాలని జరిపిన చలో హైదరాబాద్ అనేక నిర్బంధాల మధ్యన కోటి ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతమైందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన విధానం మార్చుకుని కార్మికులకు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వేతనాలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-వేములపల్లి

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం నుండి మంగళవారం ఆశావర్కర్ల , గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు సీఐటీయూ నాయకత్వాన్ని, గ్రామపంచాయతీ సిబ్బందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, పాల్వాయి ఉదయ్ కుమార్ ,గుడి గుంట్ల రాజు, బసవలక్ష్మి, కొండేటి సోమయ్య తదితరులు ఉన్నారు.

చిట్యాల : చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళే ఆశా వర్కర్స్,గ్రామ పంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేయడం విచారకరమని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న సీఐటీయూ జిల్లా, మండల నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కార్యదర్శి మంకాల బాలమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు పోశబోయిన సైదమ్మ, మంకాల పద్మ, జయమ్మ, సునీత,శైలజ, లింగస్వామి, గణేష్,యాదయ్య, రమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఖండన

చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లేఆశా, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి, కేసులు నమోదు చేయడాన్ని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ తీవ్రంగా ఖండించారు. మంగళవారం చిట్యాల పోలీసు స్టేషన్ కు వెళ్లి అరెస్టు అయిన యూనియన్ నాయకులను, కార్యకర్తలను కలిసి వివరాలు తెలుసుకుని వారి ఆందోళన, పోరాటానికి మద్దతు తెలిపారు.

దేవరకొండ: ఆశా వర్కర్ల, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను



నాంపల్లిలో..

పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని బయలుదేరిన కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని ,ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతంగా ఉందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు , ప్రభుత్వం మేనిఫెస్టో లో. పెట్టిన హామీలను నెరవేర్చకుండా కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అరెస్టు అయిన వారిలో ఆశ వర్కర్ల దేవరకొండ మండల నాయకురాలు బోడ లక్ష్మి, డి.దేవమ్మ, సంక బుడ్డి పద్మ, నక్కకలమ్మ, అనసూయ, అనిత ,విజయలక్ష్మి ,లలిత, మంజుల, స్వప్న, కే .లక్ష్మి ,ధనమ్మ ,ఝాన్సీ ,పద్మ పొట్ట చంద్రమౌళి, నిరంజన్, పొట్ట నాగరాజు, చిత్రం రవి, పల్లేటి రాములు, అంకురి శీను, అంకూరి దానయ్య ,వి .శీను తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జరగాల్సిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకొని పోలీసులు ముందస్తుగా నాయకుల్ని అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యమని, మేధావులు విద్యావంతులు ప్రజలు అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న డిమాండ్



నాంపలిలో..

చేశారు. సీఐటీయూ నాయకులు చింతపల్లి బయన్న, ఎస్ నరసింహను మంగళవారం తెల్లవారు జామున అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్ష చూపకుండా వారికి రావలసిన హక్కులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నాంపల్లి: ఉద్యోగ కార్మికులందరికీ కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని మంగళవారం తమ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్మికులు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునే ఉద్దేశంతో నాంపల్లి మండలంలోని ఉద్యోగం, కార్మికులను మంగళవారం ఉదయాన్నే నాంపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఉద్యోగ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమాన్ని ప్రభుత్వం అడ్డుకోవడాన్ని ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని అన్నారు. అరెస్టు అయిన వారిలో గ్రామపంచాయతీ కార్మికులు గాదెపాక మరియమ్మ, ఏదుళ్ళ రాములమ్మ, ఏదుళ్ళ పార్వతమ్మ, వంగూరి ఈరమ్మ, సులోచన, రవితేజ తదితరులు ఉన్నారు.

కేతెపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు మంగళవారం పోలీసులు మండలకేంద్రంలో ఆశా ,గ్రామ పంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించారు . అరెస్టు అయిన వారు పోలీస్ స్టేషన్ లోనే నిరసన వ్యక్తంచేశారు . అరెస్ట్ అయిన వారిలో కార్మిక సంఘాల నాయకులు ఆది మల్ల సుధీర్,గండమల్ల ఆశీర్వాదం, ఎడాకుల కోటయ్య, మందాసు సైదులు,కోట లక్ష్మి మట్టి సునీత పద్మ,మంజుల ఉన్నారు.

వక్ఫ్‌బోర్డ్ భూములు అన్యాక్రాంతం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలంలో ఉన్న వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వెంపటి గ్రామంలో సయ్యద్ సారాజు హుసేని బాబా దర్గా ఉంది. దర్గా సమీపంలో 649 సర్వే నెంబర్లో 21 ఎకరాల 20 గుంటల భూమి, 179 సర్వే నెంబర్‌లో 4 ఎకరాల 25 గుంటల వక్ఫ్ బోర్డు భూమిలో చాలామంది వ్యక్తులు ఇట్టి భూమిలో నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్నారు. దీనిపై గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్ వక్ఫ్ బోర్డు భూమిని కొందరు ఆక్రమించి ఇల్లు నిర్మించు కున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ గతంలో లోకాయుక్తలో ఫిర్యాదు చేశాడు. ఇట్టి ఫిర్యాదుతో స్పందించిన లోకాయుక్త సర్వే చేసి నివేదికను అందజేయాల్సిందిగా వక్ఫ్ బోర్డును ఆదేశించింది.



దీంతో జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు మంగళవారం గ్రామానికి చేరుకొని దర్గా దగ్గర ఉన్న వక్ఫ్ బోర్డు భూమిని సర్వే చేపట్టవుతుండడంతో ప్రజలు అడ్డుపడ్డారు. తాము ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కొని ఇళ్ళను నిర్మించుకొని నివసిస్తున్నామని తెలిపారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ మేరకు సర్వే చేస్తున్న సిబ్బందిని ప్రజలు అడ్డుకోవడంతో సర్వే మధ్యలోనే నిలిచిపోయింది. స్థానిక సీఐ శ్రీను నాయక్ ప్రజలకు నచ్చజెప్పి పంపించడంతో సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ షేక్ మహమూద్,ఎస్సై ఏడుకొండలు, ఆవాజ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు జానీ,జిల్లా కార్యదర్శి జహంగీర్ పాల్గొన్నారు. ఈ విషయంపై వక్ఫ్‌బోర్డు అధికారిని వివరణ అడగ్గా గ్రామంలో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఈ సర్వేలో ఇల్లు కట్టుకోగా మిగిలిన భూమి ఎంత ఉందో సర్వే చేసి లోకాయుక్తకు నివేదిక పంపుతామని తెలిపారు.

డీపీఓగా రాజేందర్ రెడ్డి బాధ్యతలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో డీపీఓగా ఎస్ రాజేందర్రెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. నాగర్ కర్నూల్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ డిపిఓగా పనిచేస్తున్న కాశీ నారాయణ మే 21వ తేదీన రిటైర్ అయ్యారు. అప్పటినుండి ఇన్‌చార్జి డీపీఓగా లావణ్య వ్యవహరించారు. ఆమె ఈటీవలే సూర్యాపేట ఎలక్షన్ డ్యూటీగా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీపీఓ రాజేందర్ రెడ్డికి చల్లా శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ మంత్రి ప్రగఢ అప్పారావు శుభాకాంక్షలు తెలియజేశారు.



సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-మఠంపల్లి

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలుపై అవగాహన కల్పిస్తున్నామని ఏఎస్ఐ ఆనంద్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోవిందు, కానిస్టేబుల్ రవీందర్, హెూంగార్డు శోభన్ క ళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి,గురులింగం, క్రిష్ణచారి, నాగర్జున పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని కోర్టు ముందు ఎనిమిది రోజులుగా న్యాయవాదులు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. అశాస్త్రీయమైన జీఓ 50ని రద్దుచేయాలని ఎనిమిది రోజులుగా శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కారం దిశగా కృషిచేయాలని కోరారు. అన్ని రకాలుగా సౌకర్యాలు ఉన్న చౌటుప్పల్‌లో కాదని రామన్నపేటలో ఏర్పాటుచేయడం వల్ల కక్షిదారులు అన్ని రకాలుగా ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, ఎస్ఆర్. భిక్షపతి, పి.భిక్షమయ్య వాకిటి నర్సింహారెడ్డి, కానుగు వెంకటయ్య, పాల పరమేశ్, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, రవీందర్, బడుగు శ్రీకాంత్, జంగయ్య, శ్రీశైలం, సత్యనారాయణ, జ్యోతి, భరత్, శంకర్ పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే మహిళాశక్తి పథకం

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మహిళలను ఆర్థికంగా శక్తిమంతులు చేయడమే 'మహిళా శక్తి' పథకం ముఖ్య ఉద్దేశమని, మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యక్రమంపై సంబంధిత శాఖలైన గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, నాబార్డ్, లీడ్‌బ్యాంకు, పశు, మత్స్య, వ్యవసాయ, స్త్రీనిధి, పరిశ్రమలు, విజయడెయిరీ తదితర శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ప్రణాళిక రూపకల్పన, అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా_ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయసంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకున్నారు. ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని



అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ కె.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శులు సంతోష, మౌనిక పాల్గొన్నారు.

మానవ అక్రమరవాణాను అరికట్టేందుకు కఠినచర్యలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

మానవ అక్రమ రవాణా చేపట్టే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని బాలల సంక్షేమ సమితి చైర్మెన్ బండారు జయశ్రీ తెలిపారు.మంగళవారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని



పీస్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలందరికీ సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉంటున్నాయని, అందులో పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడి వారి ప్రలోభాలకు బాలికలు లొంగే ప్రమాదం ఉందన్నారు.ఇప్పటికే యాదగిరిగుట్టలో మానవ అక్రమ రవాణా ఆపరేషన్ గతంలోనే చేపట్టారని, వారిని గుర్తించడంలో ఇంకా ఇబ్బందులు కొనసాగుతున్నాయన్నారు.యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ రాచకొండ సీఐ చంద్రబాబు మాట్లాడుతూ ప్రపంచంలో మూడు వ్యవస్థలు చాలేంజింగ్ గా ఉన్నాయని వాటిలో ఒకటి డ్రగ్స్ అయితే రెండోది ఆయుధ తయారీ ఇలా ఉంటే మూడవది మానవ అక్రమ రవాణా ఉందన్నారు తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌జెండర్స్ వేల్ఫేర్ బోర్డు సభ్యులు రచన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు అందరూ అవగాహన పెంచుకోవడమే ముఖ్య మన్నారు.ఈ కార్యక్రమంలో పీస్ స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు కోక్కలకొండ నిమ్మయ్య, పులిసైదులు, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు మల్లేశ్, ఇస్తారి, రుద్రమదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ దశరథ, సీఎసీఎల్ కన్వీనర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో వివక్ష తగదు

- ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్

నవతెలంగాణ-రామన్నపేట

వికలాంగులకు నిధుల కేటాయింపులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వివక్ష తగదని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా మూడో మహాసభలను జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సాధికారతకు 2024-25 బడ్జెట్లో 1225.27 కోట్లు కేటాయి ంచిదన్నారు. గత సంవత్సరం బడెట్‌లో పోల్చితే 0.02 శాతం మాత్రమే పెంచిందని తెలిపారు, 2016 వికలాంగుల హక్కుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన హామీలన్నిటిని వెంటనే అమలు చేయాలని, పెన్షన్ కోసం కావాల్సిన వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి అరువయ్య మాట్లాడుతూ వికలా ంగుల రిజర్వేషన్ విషయంలో అనుచితంగా మాట్లాడిన స్మిత సబర్వాల్ వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం ఆమె పట్ల చర్య తీసుకొని, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేశాయని, భవిష్యత్‌లో వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకట్, జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, జిల్లా కోశాధికారి బొల్లపల్లి స్వామి, మహిళా కన్వీనర్ కొత్త లలిత, భువనగిరి మనోహర, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు తుంగ భూపాల్ రెడ్డి, వలిగొండ మండల అధ్యక్షురాలు బలరా పార్వతి, రామన్నపేట మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు, రామన్నపేట ఎఫ్ఈఓ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, లింగస్వామి డాక్టర్ ఎర్రల అశోక్, రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ యాదవ్



తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేశాం

- చేనేత రంగానికి మాఫీ చేయండి
- చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించండి
- శాసనసభ సమావేశాలలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

శాసనసభ సమావేశాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం వ్యవసాయ శాఖ, చేనేత రంగం అంశాలపై ప్రసంగించారు. రైతులకు 31 వేల కోట్లతో రుణమాఫీ చేశామని, 50వేల కోట్లు పెట్టి చేనేత రంగానికి కూడా రుణాలను మాఫీ చేసి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గడిచిన 10 పదేండ్లలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ఉన్నప్పుడు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రైతులకు జోడు ఎడ్లు అనే పేరు ఉందని నేటికీ ఎడ్లతోనే వ్యవసాయం సాగిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పట్టించుకోకపోవడంతో సుమారు 44 39 మంది రైతులు చనిపోయారని, ఆ తర్వాత 2230 మంది చనిపోయారన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రి ఆ శాఖ అభివృద్ధి కోసం రూ. 75 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. బీఆర్ఎస్ రైతులను అప్పుల పాలు చేసిందన్నారు. రైతు ఏ కారణంతో చనిపోయిన ఐదు లక్షల ఇచ్చామని చెబుతున్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఆ జీవో తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు యంత్రాలపై సబ్సిడీ ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్సిడీలు అన్ని ఎగొట్టారన్నారు.అశాస్త్రీయమైన నిర్ణయాలు తీసుకొని తెలంగాణ రైతాంగాన్ని ముంచిందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారిని కాపాడుకునేందుకు 75 వేల కోట్లు ఖర్చు పెట్టారని, రైతులకు ఒక పండగలా ఉండాలని బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఈ ప్రభుత్వం రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇవ్వడానికి బడ్జెట్ లో కేటాయించడం సంతోషకరమన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో వెల్లంకి సిరిపురం




బోగారంలో చేనేత రంగ ఉందన్నారు. గతంలో చేనేత రంగానికి చేసింది శూన్యం అన్నారు. రాజశేఖర్ రెడ్డి పోచంపల్లిలో టెక్స్‌టైల్స్ పార్కింగ్ ఏర్పాటు చేశాడన్నారు. మా నియోజకవర్గంలో అక్కడికి వెళ్లి కూలీ చేసేవారని, గత ప్రభుత్వంలో జియో ట్యాగింగ్ పెట్టడం ద్వారా అది కొందరికే వర్తించిందన్నారు. వెల్లంకిలో 20 కోట్లు, సిరిపురంలో 8 కోట్లు, బోగారంలో 6 కోట్లు సరుకు ఉందన్నారు. ఆ సరుకు తీసుకొని హాస్టల్ పిల్లలకు దుప్పట్లు ఇచ్చినా బాగుండేదన్నారు. పోచంపల్లిలో జ్యోతి కాటన్ సంబంధించిన గుజరాత్ సేమ్ ప్రింట్ తయారు చేస్తున్నారని, అక్కడ పట్టు చీరలు చేసుకునే వారికి ఏమి పని లేకుండా పోయిందన్నారు. చేనేత రంగాన్ని కాపాడుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించారు.

కాంగ్రెస్ రైతులకిచ్చిన మాట నిలబెట్టుకుంది

- డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రుణమాఫీ మాటను నిలబెట్టుకున్నాడని స్పష్టం చేశారు. రెండో విడత రుణమాఫీతో జిల్లాలో సుమారు 51 వేల మంది రైతులకు రూ.514 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందన్నారు.ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 1లక్షా 34 వేల మంది రైతులకు రూ.1000 కోట్ల రుణమాఫీ వర్తించిం దన్నారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,ఎంపీలు, ఎమ్మెల్యేల సహకారంతో నల్గొండ జిల్లాలో అభివృద్ధి పనులు ఎంతో ముందుకు పోతున్నాయన్నారు.



ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ సంబురాలను ఘనంగా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు, ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏరియాస్పత్రి సూపరింటెండెంట్‌గా ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆసుపత్రి సూపరి ండెంట్‌గా పనిచేసిన డాక్టర్ కరుణ్ కుమార్ బదిలీపై వెళ్లడంతో తాను బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ప్రయత్ని స్తామన్నారు.



గృహజ్యోతి అమలుకు నోచని అర్హులు

- అన్ని అర్హతలు ఉన్నా.. విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్న లబ్దిదారులు
- ప్రజాపాలన దరఖాస్తులలో అధికారులు చేసిన తప్పులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

నవతెలంగాణ-ఆత్మకూరు (ఎస్)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి లబ్ధిదారునికి 200 యూనిట్లలోపు వినియోగించుకున్న వారికి ఉచిత విద్యుత్ అందిస్తుంది. ఆత్మకూరు(ఎస్) మండల పరిధిలో 31గ్రామ పంచాయతీలు వున్నవి. ప్రభుత్వ లెక్కల ప్రకారం మండల వ్యాప్తంగా 10,843 విద్యుత్ మీటర్లు ఉన్నాయి. ఇందులో 7,792 మందికి ఉచిత విద్యుత్ అందుతుంది. మిగతా లబ్ధిదారులకు అందని పరిస్థితి నెలకొని ఉన్నది. మండలంలోని చాలామంది ప్రజలు రేషన్ కార్డు లేకపోవడం మూలంగా లబ్దిదారులకు గృహజ్యోతి అమలు కావడం లేదు. మరి కొద్దిమంది లబ్దిదారులు ప్రజా పాలన దరఖాస్తులు చేసుకున్నా సీరియల్ నెంబర్ తప్పుపడటం మూలంగా అర్హత ఉన్నా కూడా అధికారుల నిర్లక్ష్యం వల్ల బిల్లులు చెల్లిస్తున్నారు. తమకు ఉచిత విద్యుత్ ఎందుకు రావడం లేదని అధికారులని అడగగా ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు వుండడం వలన ఆధార్, రేషన్ కార్డు నెంబర్ ఎంటర్ చేస్తే కావడం లేదని చెప్పుతున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీవోకి దరఖాస్తులు ఇవ్వాలని విద్యుత్ అధికారులు తెలపగా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన ధరకాస్తు నెంబరు తీసుకొని ఎంపీడీవో కార్యలయంలో అధికారులని అడగా ప్రజాపాలన దరఖాస్తులను పంచాయితీ కార్యదర్శులు ఆన్లైన్ చేసేటప్పుడు లోపం జరిగిందని, వాటిని సవరణ చేయక పోవడం వలన అర్హులు బిల్లులు చెల్లిస్తున్నారని అధికారులు చెబుతున్నారు.



అన్ని అర్హతలున్నా గృహ జ్యోతి మాకు అమలు కావటం లేదు

సానబోయిన ఉప్పమ్మ (గృహిణి, ఏపూర్)

గృహ జ్యోతి పథకం మాకు వర్తించేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అధికారుల తప్పిదాల మూలంగా మాకు గృహ జ్యోతి పథకం అమలు కావడం లేదు. తప్పుగా నమోదైన నెంబర్లను సరిచేసి మాకు వెంటనే గృహ జ్యోతి పథకాన్ని అమలు చేయాలి.

ప్రజాపాలన దరఖాస్తులు సర్వీస్ నెంబరు ఓకే ఐతే ఉచిత విద్యుత్ అమలు

ఏఈ గౌతమ్ కృష్ణ

ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తు ఆన్లైన్ ఆప్షన్‌లో సర్వీస్ నెంబరు ఓకే అయిన వెంటనే ఆ నెల నుండి ఉచిత విద్యుత్తు అమలు అవుతుంది. ప్రజాపాలన దరఖాస్తులు ఏమైనా తప్పులు ఉంటే ప్రస్తుతం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎడిట్ ఆప్షన్ ఉన్నది. ఎవరైనా ఉంటే వెంటనే చేయించుకోగలరు.

తలసేమియా చిన్నారులకు రక్తదానం

నవతెలంగాణ కోదాడరూరల్

తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోర్టు ఏజీపీ సంపేట సుధాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక కొమరబండలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 35 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఏజీపీగా నియామకమైన సుధాకర్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ వైస్ చైర్మన్ ముత్తయ్య, జైభీమ్ యూత్ అధ్యక్షుడు విఖిల్, నవీన్, ఉషన్, నవీన్, గోపి, సచిన్, అనిల్, అరవింద్, చరణ్, లక్ష్మణ్, రాము, సిద్దు, రాకేష్, సూరి, పవన్, లక్ష్మణ్, గోపి, క్రాంతి, నరసింహారావు, వెంకీ, కల్యాణ్ నాగుల్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1988-89 బ్యాచ్ తోటి మిత్రుడు ఆకుల వేణుగోపాల్, ఇదే స్కూల్లో చదివి స్కూలుకు ప్రమోషన్‌పై ప్రధానోపాధ్యాయులుగా రావడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా వేణుగోపాల్ రావడం చాలా శుభపరిణామమని యాట వెంకటేష్,వెంకట్‌రెడ్డి కొనియాడారు. స్కూల్ అభివృద్ధి విషయంలో మా బ్యాచ్ తరపున సహాయ, సహకారాలు ఉంటాయని వారు అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులను తమ స్నేహితులందరు కలిసి శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు.ఆనంతరం విద్యార్థులకు సీట్లు పంపిణీ చేసి భోజన సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రాజు ,బలరామ్, శ్రీశైలం, నరేష్, రాజిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలపై...

కసరత్తు



- గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే
- ఆగస్టు ఒకటితో ముగియనున్న ప్రత్యేక పాలన
- రిజర్వేషన్లపై చర్చ
- జిల్లాలో 475 గ్రామపంచాయతీలు

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల జారీతో అధికారులు గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రయత్నాలు షురూ చేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 1తో ముగిసిన విషయం తెల్సిందే. అప్పటి నుంచి పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. ప్రత్యేక అధికారులు తమ మాతృశాఖ పనులకే పరిమితమవుతూ.. సభలు, సమావేశాలకు వచ్చి వెళ్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి. కాగా ప్రజలు తమకు ఏ చిన్న సమస్య వచ్చినా వార్డు సభ్యులు, సర్పంచులను ఆశ్రయించే వారికి ప్రత్యేక అధికారుల పాలనలో వారు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి గ్రామాల్లో నెలకొంది. నిర్ణీత వ్యవధిలో ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోగా పల్లె అభివృద్ధిపై ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం జిల్లా అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలో వార్డు మ్యాపింగ్, వార్డుల వారీగా ఓట్ల జాబితా తయారీ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ షెడ్యూల్ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ప్రతి జిల్లా నుంచి ఐదుగురు ఆపరేటర్ల ను ఎంపిక చేసి వివరాలు పంపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన మాస్టర్ ట్రైనర్లకు ఆగస్టు రెండవ తేదీన ఉదయం పదిన్నర గంటలకు హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ ఇవ్వనున్నారు. వీరు తిరిగి జిల్లాలోని మండలాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు శిక్షణ అందించాల్సి ఉంటుంది.

గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే..

గ్రామపంచాయతీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తర్వాత అదే నెల నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చిన విషయం తెల్సిందే. ప్రత్యేక అధికారులు తమ శాఖపరమైన సొంత విధులతో పాటు పంచాయతీల్లో సర్పంచుల స్థానంలో అదనంగా పనిచేయాల్సి రావడంతో పాలన పట్టు తప్పిందని విమర్శలు ఉన్నాయి. ఒక్కో అధికారికి రెండు ,మూడు పంచాయతీలు అప్పగించడంతో వీరు గ్రామాలకు చుట్టపుగా వచ్చి వెళుతున్నారని విమర్శలున్నాయి. ఈ కారణంగా పల్లెల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. పంచాయతీలకు సకాలంలో నిధులు అందడం లేదని నిర్వహణ ఖర్చులకోసం అప్పులు చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలక వర్గాలు ఉంటే వెనువెంటనే సమస్యల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది.

ఆగస్టు 1తో ముగియనున్న ప్రత్యేక పాలన..

గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారుల పాలన ఆగస్టు 1వ తేదీతో ఆరు నెలలు ముగియనుంది. ఆ తర్వాత మళ్లీ పొడగింపును ఇవ్వనున్నారు. ఎన్నికలు జరిగేంత వరకు ప్రత్యేక అధికారులను కొనసాగించనున్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్ణయం తీసుకొని నిర్వహిస్తే మొదట పంచాయతీలను పూర్తి చేసిన తర్వాత మండల, జెడ్పీ ఎన్నికలను నిర్వహించనుంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ లిస్ట్‌తో పాటు రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. ప్రభుత్వం దీపావళి లోపు బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లను తయారు చేస్తే ఈ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. రిజర్వేషన్ నిర్ణయం ఆలస్యమైతే మరి కొంతకాలం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగే అవకాశం ఉంది.


రిజర్వేషన్లపై చర్చ..

జిల్లాలోని 23 మండల పరిధిలో గల 475 గ్రామ పంచాయతీలు 4,322 వార్డులు ఉన్నాయి. కాగా 2019లో జరిగిన ఎన్నికల సమయంలో కేటాయించిన రిజర్వేషన్ల పరంగా జిల్లాలోని 108 గ్రామ పంచాయతీలకు ఎస్టీలకు, ఎస్సీలకు 97, బీసీలకు 67, జనరల్కు 209 గ్రామ పంచాయతీలను కేటాయించడం జరిగింది. ఇందులో 238 మంది మహిళలకు 737 గ్రామాలు జనరల్ రిజర్వ్ చేశారు.ఈ నేపథ్యంలో ఆగస్టు మొదటి వారంలోపు ఓటరు జాబితా సిద్ధం చేయాలని సీఎం ప్రకటించిన నేపథ్యంలో పల్లెల్లో ఎన్నికల చర్చ జోరుగా సాగుతోంది. ఆశావాహులు రిజర్వేషన్ల ఖరారుపై తమ అనుచరగణాలతో చర్చిస్తున్నారు.

జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చేందుకు మిషన్ పరివర్తన్

- కలెక్టర్ నారాయణరెడ్డి
- అన్ని పోలీసు స్టేషన్లో గంజాయి టెస్టింగ్ కిట్లు : ఎస్పీ శరత్ చంద్ర పవర్
- 50 మంది యువకులకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నందు జిల్లాలోని మునుగోడు,మిర్యాలగూడ ప్రాంతాలలో గంజాయి సేవించి పట్టుబడిన దాదాపు 50 మంది యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలపై డా.శివ కుమార్ సైక్రియాటిస్ట్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖ నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చుటకు మిషన్ పరివర్తన్ కార్యక్రమం ద్వారా గంజాయి కి అలవాటు పడిన వారిని పునర్వవస్థీకరణ ద్వారా మార్పు తీసుకొచ్చి వారిలో నూతన జీవితాన్ని రూపొంచిచేందుకు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. మనిషి జీవితంలో 15 నుండి 30 ఏండ్ల లోపు వయస్సు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులకు పిల్లలపై శ్రద్ధ చూపాల్సిన బాధ్యత ఉందన్నారు. పర్యవేక్షణచేయకపోవడం వల్లే పిల్లలు చెడు వైపు చూస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లో మాదక ద్రవ్యాల టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని,ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి సారిగా పట్టుబడ్డ వారికి పునర్వవస్థీకరణ కార్యక్రమం ద్వారా మార్పు కోసంమిషన్ పరివర్తన్ కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. వీరికి ఇంకా 1,2 సార్లు కౌన్సిలింగ్ ఇచ్చి మళ్ళీ టెస్టింగ్ చేస్తామన్నారు. రెండవ సారి మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడుతే 6 నెలల వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఒక్క సారి పట్టుబడి జైలుకు వెళ్తే ఉద్యోగాలకు అనర్హులు అవుతారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వెంటనే డయల్ 100 గాని వాట్స్ అప్ నంబర్ 8712670266 గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమేశ్,నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐలు డానియల్,రవి కుమార్,ఆర్.ఐ సంతోష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ కోర్టును రామన్నపేటలోనే ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ రామన్నపేట

గత ప్రభుత్వంలోని రామన్నపేట మండల కేంద్రానికి మంజూరై, స్థల సేకరణ కూడా జరిగిందని, రామన్నపేటలోనే సబ్‌కోర్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.రామన్నపేట మండల ప్రజలు కోరుకొని దశాబ్దాల కిందనే కోర్టును తెచ్చుకున్నారని, ప్రస్తుతం మంజూరైన సబ్‌కోర్టును వేరే ప్రాంతాలకు తరలించాలన్న ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరారు.ఇతర ప్రాంతానికి కావాలనుకుంటే మరో కొత్త కోర్టును మంజూరు చేయించుకోవాలి కానీ, మంజూరైన కోర్టును ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు.షరతుల్లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేయాలని కోరారు.షరతులు విధించడం మూలంగా సగం మంది రైతులకు మాఫీ వర్తించడం లేదన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు నీల దయాకర్, బందల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, రేఖ యాదయ్య పున్న వెంకటేశం, ఎస్.కె చాంద్, ఎండి అమెర్, బత్తుల వెంకటేశం, జాడ సంతోష్, ఆవుల నరేందర్, బొడ్డు అల్లయ్య, రామిని లక్ష్మణ్, మిర్యాల మల్లేశం, కూనూరు శ్రీనివాస్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, మెట్టు శ్రీనివాసరెడ్డి, పైళ్ల ప్రతాపరెడ్డి, జాల అమరేందర్ రెడ్డి, పులిపలుపుల వీరస్వామి, కోనూరు అంజన్ కుమార్, చిన్న పాక రమేష్, కక్లెం స్వామి, మేడి రాజు, నారపాక రమేష్, చెరుకు ఉపేందర్, బొజ్జ కోటమ్మ కుక్కు సాయి, విక్కీ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పెరుగుతున్న పోటీ

- పోటీకి సై అంటే సై అంటున్న ఆశావహులు
- పదిమంది నామినేషన్ల సమర్పణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్ష పదవికి పోటీదారులు రెరిగిపోతున్నారు. అధ్యక్ష పదవి తనకే కావాలంటే తనకే కావాలంటూ మండల కేంద్రానికి చెందిన చిలివేరు శంకర్,ఉప్పల నాగరాజు, కొండ నవీన్ చిలువేరు జున్ను,బోటిమీద తండాకు చెందిన మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, పుట్టపాక గ్రామానికి చెందిన ఎం.శ్రావణ్‌కుమార్, చిల్లాపురం గ్రామానికి చెందిన మెరుగు గిరి,గుజ్జ గ్రామానికి చెందిన పోలోజు సాయి అధ్యక్ష పదవి తనకే కావాలంటే తనకే కావాలంటే పోటీపడుతున్నట్లు తెలుస్తుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉన్న సెకండ్ క్యాడర్ నాయకత్వం చుట్టూ తిరుగుతూ అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు ఎవరికి వారే ఎత్తుగడలు వేస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు బోటిమీదితండాకు చెందిన రెడ్డియానాయక్ పేరును సూచిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.చిల్లాపురం గ్రామానికి చెందిన నాయకులు ఆ గ్రామానికి చెందిన మెరుగు గిరి పేరును,పుట్టపాక గ్రామానికి చెందిన నాయకులు శ్రావణ్ కుమార్ పేరును సూచిస్తున్నట్లు తెలిసింది.గుజ్జ గ్రామానికి చెందిన సాయి స్థానిక నాయకులను సంప్రదించకుండానే నామినేషన్ వేసినట్లు తెలిసింది.మండలకేంద్రానికి చెందిన నాయకులు,పోటీలో ఉన్నవారు సైతం చిలువేరు శంకర్ ను బలపరుస్తున్నట్లు ప్రచారం జరుగుతుందియూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నికల విషయం ఆఖరికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెంతకు చేరినట్టు ప్రచారం జరుగుతుంది.

కార్యకర్తలు అందరూ నా వారే..

అభ్యంతరం లేకుండా అందర్ని ఒప్పించి ఒకర్ని ఎంపిక చేసే బాధ్యత మీదే అంటూ ఎమ్మెల్యే ద్వితీయస్థాయి నాయకులకు సూచించినట్లు తెలిసింది.ఆశావహులు పోటీకి సై అంటే సై అంటున్న పరిస్థితి కనబడుతుంది.పలువురు ఆశావాదులు ఆన్‌లైన్‌లో నామినేషన్ల సైతం వేసినట్టు ప్రచారం జరుగుతుంది.

ఎన్నిక తప్పదా!

యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న వారు నామినేషన్ల ఉపసంహరణ తేదీ నాటికి ఉపసంహరించుకోకపోతే ఎన్నిక అనివార్యం అవుతుంది.బరిలో ఉన్న వారికి క్రమసంఖ్యలు ఖరారు చేయనున్నట్లు ఈ ఆన్లైన్ ఓటింగ్‌లో 18 నుంచి 35 ఏండ్ల లోపు ఉన్న వారు ఓటేస్తే ఎందుకు అర్హులవుతారు.పోటీలో ఉన్న అభ్యర్థులకు 2024 ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు ఆన్‌లైన్ ద్వారా ఓటు వేయాల్సి ఉంటుంది. అత్యధిక శాతం ఓట్లు వచ్చిన వారు మాత్రమే అధ్యక్ష పదవికి అర్హులవుతారు.



సంపాదనలో కొంత భాగం సేవకు వినియోగించాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పుట్టిన ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో ఎదుటి వ్యక్తికి సాయపడాలన్న సంకల్పంతో జీవిస్తూ తన సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని సేవకై వినియోగించాలని అప్పుడే మనిషి జన్మకు సార్థకత ఏర్పడుతుందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకను గణేష్ టెంపుల్ పెయింటర్స్ అడ్డా వెంకటేశ్వర పెయింట్స్ దుకాణం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి, రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ హాజరై పేదలకు... పెయింటర్స్ కు అల్పాహార వితరణ చేశారు.. లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని...ఎవరి నుండి విరాళాలు సేకరించకుండా సొంతంగా వారి డబ్బులతో నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి సేవలు మరెన్నో నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, మల్లారెడ్డి, కోశాధికారి బీఎం నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్లు, రాంబాబు, గుండా రామారావు, డబ్బికార్ మల్లేష్, పాండు, మంద రాజు, పాశం గోవర్ధన్ రెడ్డి మరియు పెయింటర్స్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంఆర్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్ఎస్‌పీ ఇరిగేషన్ శాఖలో పనిచేసే ఎన్ఎంఆర్ ల సమస్యలను పరిష్కరించాలని, పర్మినెంట్ చేయాలని కోరుతూ నల్గొండ జిల్లా ఎడమకాల్వ ఎంప్లాయిస్ సంఘం ప్రధాన కార్యదర్శి పి .వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలో ఎమ్మెల్యే బత్తుల లక్షారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా ఎన్ఎస్‌పీలో ఎన్ఎంఆర్లుగా పనిచేస్తున్నామని తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని కోరారు. సమస్యలను జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో జీరో అవర్లో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, మూర్తుజా, మహేబాలి, నాగేశ్వర్ రావు,గోవింద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరదనీరు వస్తున్నందున వెంటనే సాగునీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక అమరవీరుల భవనంలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు.. ఇప్పటికే సాగర్ నీటిమట్టం 520కి చేరువలో ఉందని రానున్న రోజుల్లో సాగర్ పూర్తిగా నిండే అవకాశం ఉన్నందున ఈనెల పదిలోపు నీటి విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహం,జీఎంపిఐస్ రాష్ట్ర నాయకులు పాశం వెంకటనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పోశనబోయిన హుస్సేన్,సంఘం నాయకులు రేపాకుల మురళి,పాశం వీరబాబు,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,జక్కుల వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

మునగాల: సాగర్ ఎడమ కాలువకు తక్షణమే నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు వుడుం కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రైతాంగానికి ఖరీఫ్ పంట సాగుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా కింద 15 వేల రూపాయలను వెంటనే రైతుల ఖాతాలోకి వేయాలన్నారు.

టీజేఏసీ వైస్ చైర్మెన్‌గా రామదాసు

నవతెలంగాణ- దేవరకొండ



ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా ఎస్‌జిటి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరందాసు రామదాసు ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ టియన్జిఓ కేంద్ర కార్యాలయంలో 30 ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ లలో అన్యాయం జరిగినందున పదివేల పియస్ హెచ్ ఎం పోస్ట్ లు మంజూరు చేసి ప్రమోషన్స్ కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పెట్టిన విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 12 సంవత్సరాల సర్వీసు ఉన్న యస్‌జిటీ లకు స్కూల్ అసిస్టెంట్, 24 ఏండ్ల సర్వీసు ఉన్న ఎస్‌జిటిలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రమోషన్ కల్పించాలని, వేతన వ్యత్యాసం తగించి ,పిఆర్సీ లో బేసిక్ పే పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సోషియో ఎకనామిక్ ఇష్యూస్‌పై అవగాహన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం మంగళవారం, క్షేత్రస్థాయిలో సోషియో ఎకనామిక్ ఇష్యూస్‌పై అవగాహన పెంపొందించుకోవడం కోసం విలేజ్ లెవెల్ స్టడీ టూర్ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్‌కు సంబంధించిన పలువురు ట్రైనీ ఆఫీసర్లు మండలంలోని ఆఫీసర్లతో, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని స్కూల్ పిల్లలతో, అంగన్వాడీ స్కూల్స్‌ను సందర్శించి కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అధికారులు అంకిత మౌర్య ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్, వీరు మినిస్ట్రీ ఫర్ పెట్రోలియం, నాచురల్ గ్యాస్‌కు సంబంధించిన సెక్రటేరియట్ సర్వీస్‌లో ఏఎస్ఓగా చేస్తున్నారు. వీరు అసిస్టెంట్ గ్రూప్ లీడర్‌గా వ్యవహరిస్తున్నారు. సాక్షి ప్రియ బీహార్ రాష్ట్రం, వీరు గ్రూప్ లీడర్‌గా వ్యవహరిస్తున్నారు, వీరు మినిస్ట్రీ ఫర్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్‌లో ఏఎస్ఓ గా చేస్తున్నారు. కుమారీ స్వీటీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. వీరు మినిస్ట్రీ ఫర్ ఎక్స్పెండిచర్‌లో ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్నారు. తమన్న హర్యానా రాష్ట్రం. వీరు కార్పొరేట్ అఫైర్స్ కు సంబంధించి ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్‌కుమార్, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు, గ్రావ ఎపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూపతి రామయ్య మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ హుజూర్ నగర్

షిరిడి సాయి సమాజం సభ్యులు భూపతి రామయ్య మంగళవారం మరణించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో శిరిడి సాయి సమాజం అధ్యక్షుడు త్రిపుర మల్ల అంజయ్య, కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఆకుల రాము, కోశాధికారి తోడు పునూరి శేఖర్ మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుక్క డపు రామ్మోహన్ రావుగజ్జి ప్రభాకర్ గెల్లి అప్పారావు లు రామయ్య ఉన్నారు.

రైతు రుణమాఫీ మాట ఇచ్చినం, మాట నిలబెట్టుకున్నాం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

రుణమాఫీ చేస్తామని రైతులకు మాట ఇచ్చామని, ప్రభుత్వం ఏర్పడ్డాక మాట నిలబెట్టుకున్నామని మాజీ ఎంపీపీ గంధమాల అశోక్ అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రెండో దశ రైతు రుణమాఫీ సందర్భంగా మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుల మొఖంలో సంతోషాన్ని చూస్తున్నామని రైతుల ఇండ్లలో పండగలు చేసుకుంటున్నారన్నారు.రూ.1,50,000 రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డికి , సహచార మంత్రులకు ఎమ్మెల్యేలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పాక్షపాతి ప్రభుత్వం అని, రానున్న రోజుల్లో రైతులకు అండగా ఉంటామని ఆగస్టు 15 లోపు కూడా 2 లక్షల రుణమాఫీ కూడా చేసి తీరుతామని తెలిపారు.అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి సత్తయ్యగౌడ్ రోజువారి పనిలో భాగంగా మంగళవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కే క్రమంలో కింద పకింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి.దీంతో అతన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భువనగిరికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు.అతనికి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు.

బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కామారెడ్డిలో ఎన్నికల సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని,' కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి కోరారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ఓబీసీ అధ్యక్షులు డీఎల్ఎన్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, బోనగిరి మున్సిపల్ వైస్‌చైర్మెన్ మాయదశరథ, పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఉత్కూర్ అశోక్, చంద మహేందర్, రత్నపురం బలరాం పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ వెంకటయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

మండలంలోని పెండ్లిపాకుల గ్రామ మాజీ సర్పంచ్ పాక వెంకటయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారంపెండ్లిపాకల గ్రామంలో వెంకటయ్య నివాసం నందు వెంకటయ్య మృతదేహానికి ఆయన పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక వెంకటయ్య గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవలు అదించారన్నారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మాజీ ఎంపీటీసీ రామావత్ జగన్ నాయక్, గంధం సురేష్ చంద్రయ్య , బచ్చనబోయి అనిల్, శేఖర్, మల్లేష్ మధు తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ - చండూరు

మండలంలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన కొంగల స్వామి కుమారుడు అఖిల్ అనారోగ్యం తో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్నాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో మంజూరైన రూ.50వేల ఎల్‌ఓసీని మంగళవారం మాజీ ఎంపీటీసీ పల్లె వెంకన్న లబ్దిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఇర్గి రాజు, సుంకరి శివనారి,బొడ్డు ముత్తయ్య, తలారి నర్సింహా, ఇర్గి నర్సింహా, బొడ్డు ప్రభాకర్,మొగుదాల గిరి, తదితరులు పాల్గొన్నారు.

6న ఢిల్లీలో మదిగల ధర్మ దీక్ష

నవతెలంగాణ- త్రిపురారం

ఎస్సీ వర్గీకరణ చేయడం కోసం వచ్చే నెల 6న ఢిల్లీలో నిర్వహించే మాదిగల ధర్మ దీక్ష కరపత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలో మాదిగ సంఘాల మహకూటమి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్ మాదిగ, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు నకరెకంటి అంజయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ పాలకులకు పట్టింపు లేదన్నారు. కరపత్రం విడుదల చేసిన వారిలో ఆ సంఘం నాయకులు బొజ్జ సోమయ్య మొండి కత్తి అశోక్, సైదులు, నాగయ్య యాదగిరి పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోని ఉరుమడ్ల రైతు వేదికలో మంగళవారం రైతు రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండవ దశ రైతు రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెలిమినేడు పీఏసీఎస్ చైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి , మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నర్సింహ పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ హర్షణీయం

● కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు భారత సేవాశ్రమ సంఘం ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేయడం సంతోషకరమని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కతాల్ గూడ ప్రాథమిక పాఠశాలలో నోట్ పుస్తకాలను పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు.భారత సేవాశ్రమ సంఘం దేశవ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, పేద విద్యార్థులు ఉంటారని గుర్తించి వారికి ఉచితంగా నోటు పుస్తకాలు అందజేయడం సంతోషకరమని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం



సెక్రెటరీ మునీశ్వరానంద స్వామీ, నల్గొండ ఎంఈఓ కే.అర్ంధతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నవతెలంగాణ -కొండమల్లేపల్లి

పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ కోరారు. మంగళవారం పట్టణంలోని ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8 వేల కోట్ల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్లో ఉన్నాయని దీనివలన పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాల యజమాన్యం విద్యార్థులు కోర్సులు పూర్తి చేసినప్పటికిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దినేష్, ఆంజనేయులు, రాజు, రోహిత్, అరవిందు మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ పునర్నిర్మాణాన్ని చేపట్టాలి

నవతెలంగాన - చిట్యాల

మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ధ్వజ స్తంభ పునర్నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) చిట్యాల రూరల్ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా డిప్యూటీ తహసిల్దార్ విజయకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 5 న కురిసిన వర్షాలు, భారీ ఈదురు గాలుల మూలంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం కూలిపోయిందన్నారు. ఇట్టి విషయాన్ని దేవాదాయ శాఖ వారికి తెలిపామన్నారు. దేవాదాయ శాఖ, ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ధ్వజస్తంభ పునర్నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శియాదయ్య, యాదయ్య పాల్గొన్నారు.

టైఫాయిడ్ జ్వరంతో బాలుడు మృతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన మస్తాన్ వలి(14) టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడు హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. రెండు రోజులుగా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ ఉండటంతో తల్లిదండ్రులు స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున జ్వరంతో టెంపరేచర్ పెరగడంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడు చదువుతున్న సెయింట్ జోసెఫ్ పాఠశాల యజమాన్యం మస్తాన్ వలి అకాల మరణానికి సంతాపం తెలియజేస్తూ మంగళవారం పాఠశాలకు సెలవు ప్రకటించారు.

'మునుగోడు సమస్యల్ని పట్టించుకోని అసమర్థుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి '

నవతెలంగాణ- చండూరు

మునుగోడు ప్రాంత అభివృద్ధి సమస్యలు పట్టించుకోని అసమర్థుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక భారతి చంద్ర గార్డెన్స్ లో ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం మీద అవగాహన లేని వ్యక్తి , అభివృద్ధికి నోచుకోలేని ఎమ్మెల్యే కి మంత్రి పదవి కావాలా అని ఎద్దేవా చేశారు. మండలాలు, పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తను ప్రజలు నమ్మించి గెలిపిస్తే అంతను అభివృద్ధి చేయకుండా ప్రజలు మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలను మరచి బడ్జెట్ లో వాటికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ మండల అధ్యక్షులు ముదికొండ ఆంజనేయులు, అసెంబ్లీ కన్వీనర్ దుడల బిక్షం గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జక్కర్తి లింగస్వామి,రాష్ట్ర ఒబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం, పిన్నింటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, బోయపల్లి రాజు,జిల్లా అధికార ప్రతినిధి నకరికంటి లింగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం మండలం ఏర్పాటుకు కట్టుబడి ఉన్న ప్రభుత్వం

నవతెలంగాణ-రాజపేట

రఘునాథపురం గ్రామం మండల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, బీఆర్ఎస్ రాజకీయం చేస్తూ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌ను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన మండల ఏర్పాటు విషయంపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఆవరణలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ అని, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్‌కు ముందస్తు సమాచారం లేకుండా సమావేశం ఏర్పాటు చేసుకుని మండలం ఏర్పాటు గురించి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సీపీఐ,బీజేపీ వారితో సమావేశం ఏర్పర్చుకోగా ఈ విషయంపై కాంగ్రెస్ వారిని పిలవకుండా అఖిలపక్షం సమావేశం పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, తాజా మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రావణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం ప్రశాంత్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బల్ల యాదేష్,డొంకెన భాస్కర్, కలకుంట్ల సంపత్ కటకం గణేష్ బల్ల మహేష్ బల్ల హరీష్ కటకం శివ బల్ల మురళి ఎంగల్ దాస్ వెంకటేష్ చల్లురు పోచయ్య బింగి గణేష్ బీదెన నరేందర్ బత్తెం బాలరాజు, సీసా పోశయ్య ఎలిగేటి మధు బత్తెం అశోక్ గడ్డమీద రాజు బీదన శ్రీధర్ బీదన మల్లేష్ బీదన చింటూ, ఎంగేల్ దాస్ సిద్ధులు, ఎంగల్‌దాస్,యాదగిరి ఎలిగిటి ఆంజనేయులు నారాయణ లాలి తమ్మలి అశోక్ బత్తెం సాయి బొమ్మ నరేష్ సామల పరమేష్ బత్తెం కిరణ్ మారబోయిన సోమయ్య కొమ్మగాని శాంతయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

నవతెలంగాణ-నాగారం

ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని ఉపాధ్యాయుడు జలగం ఏక స్వామి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఉన్న ఎంఎంపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న జలగం ఏక స్వామి ఇటీవల బదిలీపై వెళ్లారు. మంగళవారం ఆయనకు విద్యార్థులు గ్రామ ప్రజలు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికాలు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు వెంకన్న మాజీ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్ మల్లెపాక ఇందిరమ్మ మల్లెపాక యాకయ్య తూర్పాటి లింగయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం నేతకు ఘన సన్మానం

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పసుల కాశి యాదవ్ ను నేతాజీ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల పదోన్నతి పొంది వీర్లపాలెం ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మద్దినేని వెంకట్, బొమ్మనబోయిన సైదులు, పగిళ్ల సైదులు ,రంగారెడ్డి, నాగరాజు, బంగారు, పుల్లయ్య, వెంకన్న, లింగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజల మౌలిక సమస్యల్ని పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో పట్టణ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అనేక ప్రాంతాలలో నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి జి. రమేష్, లెనిన్, కేఎస్. రెడ్డి, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి

నవతెలంగాణ -హాలియా

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్ అన్నారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయినులనుద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయినులకు చైల్డ్ కేర్ సెలవులు ఇప్పించడంలో, ప్రస్తుతం ఉపాధ్యాయినులకు మినిమం టైం స్కేల్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు చెన్ను వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు, మాజీ ప్రధాన కార్యదర్శి జానారెడ్డి,కె జి బి వి ఎస్ ఓ కె హైమావతి,చింతల వెంకటేశ్వర్లు, మందా సైదులు రావు గౌతమ్, ,,సక్రు నాయక్, రామచంద్ర రెడ్డి, నామిరెడ్డి వెంకటరెడ్డి పాంపాటి అరవింద్, అహ్మద్,నోవా, లోక్ నాథ్,నలబోతు వెంకన్న, నరసింహారెడ్డి,కె జి బి వి ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించాలి

నవతెలంగాణ-చివ్వెంల

మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించాలని మాదిగ యూత్ ఫోర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడిదల చైతన్య ప్రసాద్ అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని బీబీగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి జరిగే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పడిదల మధు, బొడ్డు వెంకట్, రామచంద్రు, దయాకర్, శేఖర్ వెంకటేష్, కళ్యాణ్ రాముడు, సురేష్, రామకృష్ణపాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని పెదవేడు రెవిన్యూ పరిధిలో అమరేశ్వరి సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న ప్రభుత్వభూమి సర్వేనెంబర్ 540లో కొంతమంది ఆక్రమణ చేసి ప్లాట్లుగా, వ్యవసాయ భూమిగా మార్చుకున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలక దేవకంగ బిక్షం ఒక ప్రకటనలో మంగళవారం ఆరోపించారు. ఈ విషయంపై 2022లోనే రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, ఆర్డిఓకు ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే భూమి పరిశీలించాలన్నారు.

నేడు గిరిజన సంఘం జిల్లా సదస్సు

నవతెలంగాణ-మఠంపల్లి

నేడు గిరిజన సంఘం జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలు నాయక్‌లు మంగళవారం తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమాత్ శ్రీరామ్ నాయక్, అఖిలభారత రైతు సంఘం నాయకులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య వీరభద్రం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు.

చెవిటి వెంకన్నకు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వెంకన్న యాదవ్‌కు కార్పొరేషన్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రయివేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో మూడు స్థానాలను గెలుచుకోవడానికి కృషిచేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌కి రాష్ట్రస్థాయిలో ఒక మంచి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని మరియు మంత్రి మండలిని కోరారు.

14 గొర్రెల అపహరణ

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పద్నాలుగు గొర్రెలు, పొట్టేలను చోరీ చేసిన సంఘటన సోమవారం రాత్రి సోమవారం చోటు చేసుకుంది. బాధితులు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జాల యాదయ్య, జాల లింగయ్య, జాల శ్రీను, జాల నర్సింహ్మలకు చెందిన పద్నాలుగు గొర్రెలను, గొర్రె పొట్టేలను సోమవారం రోజున తమ గ్రామ శివారులో దొడ్డిల వద్ద ఉంచి వచ్చారు. కాగా సోమవారం రాత్రి దొంగలు దొడ్డిలో కట్టివేసిన మందలోని పద్నాలుగు గొర్రెలను, పొట్టెలను ఎత్తుకెళ్ళారు. కాగా గత ఐదు రోజుల క్రితం సయితం ల జలా నర్సింహ్మకు చెందిన నాలుగు గొర్రె పొట్టేళ్లను దొంగలు ఎత్తేకెళ్ళారని తెలిపారు. ఈ మెరకు మంగళవారం చిట్యాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దొంగలను గుర్తించి తగిన న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు.

బస్‌డిపో నిర్మాణం కోసం రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం కోసం పార్టీలకు అతీతంగా తిరుమలగిరి బస్టాండ్‌లో రేపు ఉదయం 9 గంటలకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని జిఎంపిఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు. బస్ డిపో నిర్మాణాన్ని సాధించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదనీ అన్నారు.

మురుగు తొలగేనా.. ?

- ప్రత్యేక అధికారుల పాలనలో లోపించిన పారిశుధ్యం
- పట్టించుకోని అధికారులు, పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



మండలంలోని నెమ్మికల్ గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని ప్రభుత్వం నియమించింది. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సౌకర్యాలు కల్పించాల్సిన పంచాయతీ కార్యదర్శి గ్రామానికి అందుబాటులో ఉండడం లేదు. వానాకాలం ప్రారంభం అయినప్పటి నుండి వీధులన్నీ బురదమయంగా మారినాయి. మురుగు కాల్వను శుభ్రం చేయకపోవడం వలన బురద పేరుకుపోయి దోమలు అధికంగా వస్తున్నాయి. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో కాలువల్లో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి నిల్వఉంటోంది. దానికి తోడు వర్షాలు కురవడంతో కాలువలు మురుగుతో పాటు దుర్గంధం వెదజల్లుతున్నాయి. దోమల వల్ల ప్రజలు అనారోగ్యం పాడిన పడుతున్నారు. కాలువలు శుభ్రం చేయక నెలలు గడుస్తున్నా గాని పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి శ్రద్ధ తీసుకోవడం లేదు. దీనితో పాటు గ్రామంలోని బొడ్రాయి దగ్గర నుంచి ప్రధాన రహదారి వెంట ఉన్న చికెన్ షాపులు వ్యర్థాలను సైతం మురికి కాలువలో వదులుతుండడంతో రహదారి మొత్తం కంపు కొడుతోంది. ప్రజలు రోడ్డు వెంట ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి మురికి కాలువలను శుభ్రపరిచి చికెన్ షాపుల నుండి వచ్చే వ్యర్థాలను కాలువలోకి రానివ్వకుండా చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

కంపు కొడుతున్న కాలువలు: అంజయ్య (నెమ్మికల్)

మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో నీరు నిల్వఉండి కంపు కొడుతున్నాయి. దీనివలన దోమలు పెరిగిపోయి ప్రజలందరూ రోగాల బారిన పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న కాలువలను శుభ్రం చేయించడం లేదు. కనీసం వర్షాకాలంలోనైనా రహదారుల వెంబటి, కాల్వలలో బ్లీచింగ్ పౌడర్ సైతం చల్లడం లేదు. ఇలానే వదిలేస్తే ప్రజలందరూ ఆసుపత్రుల పాలుకావాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారుల స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.

నిర్బంధాలతో కార్మిక పోరాటాలను ఆపలేరు



- నిర్బంధాన్ని ఎదిరించి చలో హైదరాబాద్ ను విజయవంతం చేసిన కార్మికులకు జేజేలు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఆశా, గ్రామపంచాయతీ కార్మికులకు గత పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీలను, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని చేయాలని చలో హైదరాబాద్ కు వెళ తున్న కార్మికులను, సీఐటీయూ నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తే కార్మిక పోరాటాల ఆగమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆశాలు, గ్రామపంచాయతీ కార్మికులు ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్నారని ఎక్కువమంది అట్టడుగు వర్గాలకు చెందిన పేదలని, వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని గత సమ్మె ల సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అనేకమార్లు శాంతియుతంగా వినతి పత్రాల రూపంలో ప్రభుత్వానికి విన్నవించిన చలనం లేని పరిస్థితుల్లోనే కార్మికులు చలో హైదరాబాద్ పోరాటానికి పిలుపునిచ్చారని అన్నారు. ఎన్ని ఇబ్బందుల గురిజేసిన వేలాదిగా చలో హైదరాబాద్ కు తరలివచ్చి ప్రభుత్వానికి తమ ఆగ్రహాన్ని, నిరసనను తెలిపిన కార్మికులందరికీ జేజేలు తెలిపారు. ఈ సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించాల్సిన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే నిర్బంధాల ద్వారా పోరాటాలను ఆపాలని చూస్తే మరింతను లేస్తాయని హెచ్చరించారు. 2, లక్షల91 వేల కోట్ల బడ్జెట్ పెట్టినామని చెప్పుకునే ప్రభుత్వం కార్మిక వర్గానికి ఏమిచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. వైద్యరంగంలో ఆశాలు గ్రామపంచాయతీలో కార్మికులు అతి తక్కువ వేతనాలతో అర్ధాకలతో కాలం గడుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇవే సంఘాలు పోరాడితే ఆ సమస్యలు న్యాయమని మద్దతు ఇచ్చిన వారే నేడు ఆ పోరాటాలను నీరుగార్చడం కోసం పోలీసులు ఉపయోగించుకోవడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ యూనియన్లతో చర్చించి న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.

గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



అగష్టు 2 న బొల్లగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18 న సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండ వెంకన్న, చౌగోని సీతారాములు గీత కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సభలు, సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలుపాలని, బైక్ ర్యాలీ లు ,క్రీడలు ఆటల పోటీలు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, పాటల పోటీలు, వ్యాస రచన పోటీలు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య ఉప్పల గోపాల్, కొప్పుల అంజయ్య జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మక్తాల లింగస్వామి, జేరుపోతుల ధనుంజయ, మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లం మహేష్, మారగోని నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు వృత్తిదారుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రులు, పాఠశాలల ద్వారా మెరుగైన సేవలకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల ద్వారా మెరుగైన సేవలు అనించేందుకుగాను అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన తన చాంబర్లో ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల బలోపేతం విషయమై నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా ఎంపిక చేసిన ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని, ఇందుకురాను ఆయా ఆసుపత్రులు, పాఠశాలల వారీగా నివేదిక సమర్పించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన తరగతిగదులు, టాయిలెట్లు,విద్యుత్,క్రీడా ప్రాంగణం, లైబ్రరీ, వంటగది వంటి కనీస సౌకర్యాలు ఉండాలని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో సైతం ఓపితోపాటు, ముఖ్యమైన సేవలు,ప్రాత్యేకించి మాతా శిశు సంరక్షణ సేవలందించేందుకు వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.